# జీలుగుమిల్లిలో పొంగుతున్న వాగులు



**జీలుగుమిల్లి ,పెన్ పవర్ ,ఆగస్టు 7:** తెల్లవారుజామునండి ఏకధాటిగా పగలంతా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఏజెన్సీలో వాగులు కాలువలు పొంగి ప్రవహిస్తున్నాయి. బుధవారం వర్షం కారణంగా రహదారులపై ప్రజలు తక్కువగా కనిపించారు. వాహనదారులు అప్రమత్తంగా ఉండి కాలువలు దాటడం ఎటువంటి సాహసాలు చేయవద్దని అధికారులు సూచిస్తున్నారు. వర్షాల సమయంలో ప్రజలు ఇంటి నుండి బయటకి రాకూడదని తెలిపారు. మండలంలోని అశ్వరావుపేట వాగు, రాచన్న గూడెం, లంకాలపల్లి, వంక వారి గూడెం వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి . ఏజెన్సీలో పలు గ్రామాల రాకపోకలు నిలిచిపోయాయి..

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# లైన్ మాన్ కు సత్కారం



**రంగంపేట,పెన్ పవర్,ఆగస్ట్ 07:** రంగంపేట విద్యుత్ శాఖ లైన్ మెన్ గుమ్మడి రాజేంద్రప్రసాద్ 327 యూనియన్ రీజనల్ కార్యదర్శి గా ఎంపికయ్యారు . యూనియన్ రీజనల్ సెక్రటరీగా పదవికి ఎంపికయిన గుమ్మడి రాజేంద్రప్రసాద్ ను రంగంపేట సబ్ స్టేషన్ వద్ద ఎల్ఐ, లైన్ మెన్,అసిస్టెంట్ లైన్ మెన్లు,జూనియర్ లైన్ మెన్లు,షిఫ్ట్ ఆపరేటర్లు ఆయనకు శాలువ కప్పి,పూల గుచ్చం ఇచ్చి సన్మానించారు.

# అప్డేట్ అవ్వండి ..

# ఆన్లైన్ లో అమ్మకాలు జరపండి...



**జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ...**

**అనపర్తి,పెన్ పవర్,ఆగస్టు 7.**చేనేత రంగంలో ఉన్న అపార అనుభవంతో మనం తయారు చేసే ఉత్పత్తులు మార్కెట్లోని ప్రజలను ఆకర్షించే విధంగా ఉండటంతో పాటు ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ ఆన్లైన్లో అమ్మకాలను కూడా సాగిస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు. "జాతీయ చేనేత దినోత్సవం" సందర్భంగా బుధవారం అనపర్తి మండలం పులగుర్త గ్రామంలోని చేనేత పారిశ్రామిక ఉత్పత్తి కేంద్రంలో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ చేనేత రంగంలో మనకున్న అపార అనుభవంతో మార్కెట్లోని వినియోగదారులు మన వైపు ఆకర్షించెలా అప్డేట్ అవ్వాలన్నారు. గత కొంతకాలంగా మనం చేస్తున్న డిజైన్స్ కాకుండా అందుకు భిన్నంగా మెటీరియల్, డిజైన్, కలర్స్ విషయంలో చాలా పోటీ తత్వం అవసరమన్నారు. నేషనల్ హ్యాండ్లూమ్ కార్పొరేషన్, నేషనల్ హ్యాండ్లూమ్స్ ఆఫ్ డిజైనర్ ద్వారా కొత్త కొత్త డిజైన్స్ నేర్చుకోవాలన్నారు. మనం ఎక్కడ ఉన్న మనం తయారు చేసే ఉత్పత్తులకు మంచి పేరు ఉంటే వినియోగదారు లందరూ మన వైపే ఆకర్షితులవు తారన్నారు. పులగుర్తలో తయారు చేసే చేనేత ఉత్పత్తులను ఆన్లైన్లో పొందు పరచడంతో మంచి గుర్తింపు లభించి వినియోగదారుల విక్రయాలు పెరుగుతాయన్నారు. చేనేత ఉత్పత్తులు వినియోగం వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవన్నారు. ఆ విధంగా మనల్ని మనం ప్రమోట్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కాలానికి అనుగుణంగా కొత్త డిజైన్స్ రూపకల్పన చేసుకుని అభివృద్ధి చెందాలని చేనేత కార్మికులకు సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే ఆర్ ఎం ఎస్ ఎస్ మరియు ముద్ర లోన్లను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వివర్స్ కి సూచించారు.

మరో అతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని చేనేత సొసైటీలను ప్రోత్సహించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. పులగుర్త, పందలపాక, పసలపూడి ఎస్టి రాజవరం, పెదపూడి సొసైటీలతో తాను ప్రత్యేకమైన అనుబంధాన్ని ఏర్పాటు చేసుకొని సొసైటీల అభివృద్ధికి ముందు కెళుతున్నామన్నారు. 1947 లో పులగుర్త సొసైటీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అప్పటినుండి ఇప్పటివరకు చేనేత కార్మికులు ఉపాధి పొందు తున్నారన్నారు. పెదపూడి సొసైటీ అభివృద్ధికి భవన నిర్మాణానికి కృషి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఉన్న అన్ని సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

జాతీయోద్యమంలో మహాత్మా గాంధీ విదేశీ వస్త్రాల బహిష్కరణ స్వదేశీ వస్త్రాలకు ప్రోత్సాహాన్ని అందించే విధంగా పిలుపునివ్వడం జరిగిందన్నారు. పులగుర్త చేనేత సహకార సంఘ అభివృద్ధికి చెందినటువంటి వీవర్స్ కి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే పథకాలను వివర్స్ కి అందే విధంగా ప్రయత్నిస్తానని శాసన సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా పులగుర్త సొసైటీ కార్యదర్శి

-4 లో

# పాలిటెక్నిక్ విద్యతో మెరుగైన

# ఉద్యోగ అవకాశాలు అనేకం: కలెక్టర్

**టాటా, ఎల్ అండ్ టి, మెగా కంపెనీల్లో తక్కువ వయసులోనే ఉద్యోగ అవకాశాలు**





**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -7:**పాలిటెక్నిక్ విద్యతో మెరుగైన ఉద్యోగ అవకాశాలు అనేకం ఉన్నాయని, విద్యార్థులు పాలిటెక్నిక్ విద్యపై ఆసక్తి చూపాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం తాడేపల్లిగూడెం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కళాశాలలో విద్యార్థులు చేరికపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యపై విద్యార్థులలో విస్తృత అవగాహన కల్పించి కళాశాలలో విద్యార్థులు చేరిక స్థాయి పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. పాలిటెక్నిక్ విద్యాభ్యాసం ద్వారా కలిగే ఉద్యోగ అవకాశాలు, ప్రయోజనాలపై విశదీకరించి చైతన్యం కల్పించాలని స్పష్టం చేశారు. పాలిటెక్నిక్ లో సివిల్ బ్రాంచ్ విద్య ద్వారా టాటా, ఎల్ అండ్ టి, మెగా వంటి సంస్థలలో మంచి వేతనంతో అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. మల్టీ నేషనల్ కంపెనీలలో అవకాశాలు ఉన్నా వారి అవసరం మేరకు సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ వంటి పాలిటెక్నికల్ కోర్సులు చదివిన విద్యార్థులను అందించలేక పోతున్నామన్నారు. పాలిటెక్నికల్ చదివితే 20 సంవత్సరాల లోపే మంచి జీతంతో ఉద్యోగంలో స్థిరపడే అవకాశాలు అనేకం ఉన్నాయి అన్నారు. ఈ విషయంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఇంటర్మీడియట్ విద్య అభ్యసించాలంటే లక్షల్లో ఫీజులు చెల్లించాల్సి ఉంటుందని, పేద మధ్యతరగతి విద్యార్థులకు పాలిటెక్నిక్ విద్య తక్కువ ఫీజు రూ.5 వేలతో అందుబాటులో ఉందన్నారు. పాలిటెక్నిక్ విద్యను అభ్యసించడం ద్వారా ప్రయోజనం విస్తృతంగా ఉందని, ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా బీటెక్ చదువుకోవడానికి ఆయా కంపెనీలు అవకాశాలను ఇస్తున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. పాలిటెక్నిక్ విద్యను అభ్యసించడానికి ముందుకు వచ్చే పేద విద్యార్థులకు ఫీజును తానే స్వయంగా చెల్లిస్తానని కలెక్టర్ కళాశాల ప్రిన్సిపాల్ కు ఈ సందర్భంగా తెలిపారు. విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకొని రానున్న పది రోజుల్లో పాలిటెక్నిక్ కళాశాలలో చేరికలను పెంచేందుకు కార్యాచరణ రూపొందించుకుని అమలు చేయాలన్నారు. మన పిల్లల కోసం, ఉత్తమ సమాజ నిర్మాణం కోసం పనిచేయాలని ఈ సందర్భంగా హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఫణీంద్ర ప్రసాద్, మెకానికల్ బ్రాంచ్ హెడ్ శివప్రసాద్, సివిల్ బ్రాంచ్ హెడ్, ఎస్.ఎస్.ఎ పిఓ పి.శ్యాంసుందర్, డీఈఓ ఆఫీస్ ఏడి ఎస్.సత్యనారాయణ పాల్గొన్నారు.

# మ్యుటేషన్లు వేగవంతం చేయండి



● **జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**

**గంగవరం/ పాడేరు, గూడెం కొత్త వీధి ,పెన్ పవర్, ఆగస్టు 07:** జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న మ్యుటేషన్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తహసిల్దార్లను, సబ్ కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుండి జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దార్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ, విఆర్ఓ లాగిన్, తహసిల్దార్ లాగిన్ లో పెండింగ్ ఉన్న మ్యుటేషన్లపై ఆరా తీసారు. మ్యుటేషన్ ప్రక్రియ 30 రోజులలో పూర్తి చేయాల్సి ఉండగా ఆలస్యంగా చేయడం, పెండింగ్ పెట్టడంపై కలెక్టర్ దిశానిర్దేశం చేసారు. వివిధ కారణాలతో తిరస్కరిస్తే అవి సబ్ కలెక్టర్ లాగిన్ కు వెళ్తాయని, తహసిల్దార్ నిర్ణయాన్నే సబ్ కలెక్టర్ ఆమోదిస్తే నెల రోజులలో డిఆర్ఓ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. చాలా మండలాలలో ఎటువంటి నోటీసు లేకుండా ఇష్టానుసారంగా మ్యుటేషన్లు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, అటువంటి వాటిని సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు.

-4 లో

# చేనేత కార్మికుల సమస్యలను నూరుశాతం పరిష్కారానికి కృషి

**జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి**



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 7 :**ఎన్నో ఏళ్లుగా చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తూ చేనేత రంగం అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నూరు శాతం పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ పేర్కొన్నారు.జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఉప్పాడ కొత్తపల్లి సురక్ష కమ్యూనిటీ హాలులో జిల్లా చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి చేనేత దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్.. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎస్ఎన్ వర్మ, జనసేన ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్ ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. తొలుత చేనేత వస్త్రాల స్టాల్ ను జిల్లా కలెక్టర్, మాజీ ఎమ్మెల్యే ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి చేనేత రంగంలో ఉప్పాడ చేనేత వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఎన్నో ఏళుగా చేనేత రంగంపై ఆధారపడి చేనేత రంగం అభివృద్ధికి తోడ్పాటున అందిస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నూరు శాతం పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువ సంఖ్యలో చేనేత రంగంపై ఆధారపడి అనేక మంది జీవనం సాగిస్తున్నారన్నారు. కాకినాడ జిల్లాలో రైతులు పండిస్తున పట్టుకు సరైన ధర రాక రైతులకు నష్టం వాటిల్లుతుందన్నారు. క్షేత్రస్థాయిలో చేనేత కార్మికులను ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన పెంపొందించుకొని పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎస్ఎన్ వర్మ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీపై చేనేత కార్మికులు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. సరికొత్త డిజైన్లపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలో చేనేత కార్మికులకు ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ అభివృద్ధి ఫలాలు పూర్తి స్థాయిలో దక్కేందుకు ఇంటింటా సర్వే నిర్వహించి, గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు. కొత్తగా చేనేత సహకార సంఘల ఏర్పాటుపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. మర్రెడ్డి శ్రీనివాస.మాట్లడుతూ చేనేత రంగాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన ఆవస్యకత ఉందన్నారు. ఇందుకు చేనేత ఉత్పత్తులు, వస్త్రాలను వినియోగించడం జీవితంలో భాగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కే.పెద్దిరాజు, చేనేత అభివృద్ధి అధికారులు, చేనేత సహాకర సంఘాలు నాయకూలు, సభ్యులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిమ్స్ కళాశాలలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు.



**ముమ్మిడివరం, పెన్ పవర్, ఆగస్టు 7:** చేనేత రంగం ప్రాముఖ్యత దేశ సామాజిక ఆర్థిక అభివృద్ధికి చేనేత రంగం సహకారం గురించి అవగాహన కల్పించడమే జాతీయ చేనేత దినోత్సవ వేడుకల లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ముమ్మిడివరం ఎయిమ్స్ కళాశాల ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో ఆప్కో అమలాపురం, జిల్లాలోని సహకార సంఘాల వారి సహకారంతో ఏర్పాటుచేసిన చేనేత ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.. అనంతరం చేనేత కార్మికులు నేస్తున్న ఉత్పత్తులను పరిశీలించి నేయడం, రంగులు అద్దడం తదితర అంశాలను చేనేత కార్మికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...స్వాతంత్ర పోరాటంలో భాగంగా 1905 ఆగస్టు 7న స్వదేశీ ఉద్యమం ప్రారంభమైందని.. ఆ ఉద్యమంలో భాగంగా స్వదేశీ పరిశ్రమలను ప్రోత్సహించాలని ప్రత్యేకించి చేనేత కార్మికులను ప్రోత్సహించడానికి స్వదేశీ వస్త్రాలను మాత్రమే వినియోగించాలని మహాత్మా గాంధీ ఇతర జాతీయ నాయకుల పిలుపునిచ్చారన్నారు. ఆ ఉద్యమానికి గుర్తుగా స్వదేశీ ఉద్యమం ప్రారంభమైన రోజు ఆగస్టు 7 నే ప్రతి సంవత్సరం జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకోవాలని నిర్ణయించడం జరిగిందన్నారు. చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులను గౌరవించడం, దేశం యొక్క సాంస్కృతిక సాంప్రదాయ మరియు ఆర్థిక ప్రగతి కి వారి సహకారాన్ని ప్రశంసించడం ద్వారా చేనేత పరిశ్రమకు ప్రేరణ అందించడం వీలవుతుందన్నారు. ఎంతో ప్రాముఖ్యత విశిష్టత నాణ్యత కలిగిన చేనేత ఉత్పత్తులను వినియోగించడం ద్వారా చేనేత రంగానికి ప్రోత్సాహం అందించాలనన్నారు. ప్రభుత్వపరంగా చేనేత రంగాన్ని ఆదుకునేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు..

జాతీయ చేనేత దినోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ బుధవారం మధ్యాహ్నం అమలాపురం కలెక్టరేట్లోని మహాత్మా గాంధీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

-4 లో

# కుమారదేవంలో నేలకూలిన చెట్టును పరిశీలించిన





కలెక్టర్ ప్రశాంతి

**కొవ్వూరు, పెన్ పవర్, ఆగస్ట్ 7:**కుమారదేవం గ్రామంలో గోదావరి నది ఒడ్డున 150 సంవత్సరాలు వయసుగల చెట్టు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఒరిగిపోయిందని, చిగురించే విధంగా పునరుద్ధరణ చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. బుధవారం కొవ్వూరు మండలం, కుమారదేవం గ్రామంలో నేలకొరిగిన చెట్టును కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి నదీ ప్రాంతంలో గల 150 సంవత్సరాల వయస్సు కలిగిన చెట్టు ఇటీవల కురిసిన వర్షాల వలన నేలకూలడం జరిగిందన్నారు. తిరిగి చెట్టును చిగురింప చేసే విధంగా పునరుద్ధరించేందుకు స్థానిక రోటరీ క్లబ్ సహాయ సహకారం తీసుకోవడం జరుగుతుందన్నారు. గోదావరి తీరాన జరిగే సినిమా షూటింగులు ఈ ప్రాంతంలోనే ఎక్కువ జరగటంతో పాటు, ఉభయ గోదావరి జిల్లాల వారికి ఎంతో అనుబంధం గల ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందే విధంగా ఆలోచన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్, జిల్లా అటవీ శాఖ అధికారి బి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల దినోత్సవం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగష్టు 7:**చేనేత కార్మిక దినోత్సవ సందర్భంగా తాలూకా ఆఫీస్ సెంటర్లో ఆప్కో చేనేత వస్త్ర దుకాణంలో వస్త్రాలను కొనుగోలు చేశారు. బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు తాడేపల్లిగూడెం అసెంబ్లీ కన్వీనర్ ఈతకోట భీమ శంకరరావుచేనేత వస్త్రాలను కొనుగోలు చేసి కార్యకర్తలకు పంచారు. చేనేత వస్త్రాలు ధరిద్దాం, చేనేత కార్మికులకు సహకారాన్ని అందిద్దాం అనే నినాదంతో వీటిని కొనుగోలు చేసామని తాతాజీ వివరించారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుతో ఈ కార్యక్రమా ని నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు, రామగాని సత్యనారాయణ, మారిశెట్టి వెంకట నరసింహమూర్తి,చిట్యాల రాంబాబు, చేకూరి గంగాధర్, ఇమ్మంది బెనర్జి, నారాయణ, వెంకటేశ్వరరావు, ఆరాధ్యుల అంజి జామిప్రవీణ్, ప్రసాదరాజు, యెలిశేటి జయప్రకాష్, తుమరాడ చిన్న, కృష్ణారావు, పిన్నింటి రామకృష్ణ, ఐయినపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎమ్మార్వో ను కలిసిన సిపిఐ నాయకులు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగష్టు 7:**పెంటపాడు మండల నూతన తహసీల్దార్ ఏడిద శ్రీనివాస్ ను సిపిఐ నాయకులు కళింగ లక్ష్మణరావు,ఏపీ రైతు సంఘం నాయకులు బండారు శ్రీనివాసరావు, డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు దిద్దే నాగేశ్వరరావు, యువజన నాయకులు నంబూరి చంద్రశేఖర్ బుధవారం కలిశారు. నిష్పక్షపాతంగా ప్రజలందరికీ సమాన ప్రాతిపదికను పని చేయాలని కళింగ లక్ష్మణరావు కోరారు.ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయ వివక్ష లేకుండా ప్రజాసేవకే తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ప్రజలకు, విద్యార్ధులకు,అధికారులకు అందుబాటులో ఉంటూ,సమస్యల తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## జీవిత బీమాపై ప్రజల్లో అవగాహన పెరిగింది:ఎస్ పి సూర్య ప్రకాష్



**పెనుమంట్ర, పెన్ పవర్, ఆగస్టు 07:**పోస్టల్ డిపార్ట్ మెంట్ అందుబాటులో ఉండే జీవిత బీమా పాలసీలను అమలు చేస్తుందని తెలిపారు జీవిత బీమాపై జనాల్లో అవగాహన బాగా పెరిగిందని తణుకు ఏ ఎస్ పి సూర్య ప్రకాష్ అన్నారు. బుధవారం "జనంలోకి మనం" అనే నినాదంతో పెనుగొండ తపాలా ఆఫీస్ వద్ద ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలువురు టర్మ్ పాలసీలు తీసుకుంటున్నారు. కానీ..చాలా మందికి అవి భారంగా ఉంటున్నాయన్నారు. అధిక ప్రీమియం చెల్లించాల్సి వస్తోందన్న కారణంతో వాటిని తీసుకునేందుకు వెనకడుగు వేస్తున్నారన్నారు. అతి తక్కువ ప్రీమియంతో పోస్ట్ ఆఫీస్ లో పాలసీ తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెనుగొండ మండలం సర్పంచ్ నక్క శ్యామల సోనీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఎస్ పి ఎం హరికృష్ణ తపాలా శాఖ సిబ్బంది గ్రామ ప్రజలు ఏజెంట్లు పాల్గొన్నారు.

## చేనేత పరిశ్రమ అభివృద్ధికి నూతన ఒరవడులు సృష్టించాలి.





**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 7:** చేనేత పరిశ్రమ అభివృద్ధికి నూతన ఒరవడులు సృష్టించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి సునీత అన్నారు. జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. దీనికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ భారతదేశంలో చేనేత పరిశ్రమకు విశిష్టమైన స్థానం ఉందన్నారు. భారతదేశం గొప్పతనాన్ని చాటడంలో చేనేత పరిశ్రమ కృషి శ్లాఘనీయం అన్నారు. దేశ సంస్కృతి సాంప్రదాయాలను, దేశ చరిత్రకు చెందిన గొప్ప గొప్ప చిత్రాలను, చేనేత కార్మికులు వివిధ కళారూపాలను వస్త్రాలపై పొందుపరిచే వారన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి మగ్గంపై రూపుదిద్దుకున్న భారత, రామాయణం వంటి ఇతిహాసాలలోని ముఖ్య ఘట్టాలను ముద్రించి భారతదేశ కీర్తిని ప్రపంచ నలుమూలకు వ్యాప్తి చెందేలా చేసిన ఘనత చేనేత పరిశ్రమదేనన్నారు. అయితే చౌకబారు మిల్లు బట్టలు వచ్చిన తర్వాత చేనేత పరిశ్రమ కష్టాల్లో కూరుకుపోయింది అన్నారు. నేతన్నలు పూట గడవని స్థితికి చేరుకున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొన్నింటిపై రాయితీలు ఇస్తున్నప్పటికీ చేనేత పరిశ్రమ అభివృద్ధి ప్రశ్నార్థంగానే మారిందన్నారు. చేనేత పరిశ్రమ వస్త్రాల తయారీలోనూ, వ్యాపారంలోనూ నూతన పోకడలను ఆలంభించవలసిన అవసరం ఉందని ఆమె అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు చేనేత రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కార మార్గాలు అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజేతలకు ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. అదేవిధంగా పోస్టర్ ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అత్యుత్తమమైన పోస్టర్ తయారు చేసిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డి చెన్నారావు, ఎన్ఎస్ఎస్ పిఓ డాక్టర్ ప్రయోగ మూర్తి ప్రగడ, అధ్యాపకులు వెంకటేశ్వరరావు, సురేష్, రామారావు, శ్రీలక్ష్మి, మదీనా, వీరభద్రరావు, శివప్రసాద్ ,బంగారు రాజు, మేరీ, సతీష్ కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మ్యుటేషన్లు వేగవంతం చేయండి

- 3 పేజి తరువాయి

ఏజెన్సీలోని ప్రభుత్వ నిబంధన ప్రకారం భూ సమస్యల పరిష్కరించాలని, వారసత్వ భూములకు వారి కుటుంబ సభ్యులకు వారి రికార్డుల ప్రకారం భూములు మార్పిడి చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో తహసిల్దార్లు అఫిడవిట్ అడగరాదని ఆదేశించారు. కుల ధృవీకరణలు పక్కాగా పరిశీలించాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు అందిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి తగు జవాబును ఫిర్యాదుదారునికి అందజేయాలని ఆదేశించారు. ఎంపిడిఓలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం కింద మొక్కల పెంపకాన్ని వేగవంతం చేయాలన్నారు. తక్కువ వేతనదారులు, జీరో వేతనదారులు ఉన్న గ్రామాలను గుర్తించి ఆయా గ్రామాలకు ప్రాధాన్యత నిచ్చి వంద రోజులు పని కల్పించే విధంగా సెల్ఫ్ అఫ్ వర్క్స్ తయారుచేయాలని ఆదేశించారు. త్రాగునీరు నీరు సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని, వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు. మలేరియా ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, మలేరియా మరణాలు సంబవిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సచివాలయాల పరిధిలో గల గ్రామాలలో ఫీవర్ సర్వే చేయాలని ఆదేశించారు. యఫ్ పి షాపులు రెవిన్యూవల్ చేయాలని, అన్ని మండలాల్లో ఆధార్ కార్డుల సమస్యలు పరిష్కరించే విధంగా ఆధార్ సర్వే చేయాలని ఆయన అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ప్రధాన కేంద్రం నుండి జేసి డా. ఎంజే అభిషేక్ గౌడ్, రంపచోడవరం నుండి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కే. సింహాచలం, సబ్ కలెక్టర్ ప్రశాంత కుమార్, చింతూరు నుండి పిఓ వి. చైతన్య, పంచాయతి అధికారి కొండలరావు, డివిజనల్ పంచాయతి అధికారి పిఎస్ కుమార్, జిల్లా ఉద్యాన అధికారి రమేష్ కుమార్ రావు, మండలాల నుండి తహసిల్దార్లు, డిటిలు, ఎంపిడిఓలు, ఎపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిమ్స్ కళాశాలలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు.

- 3 పేజి తరువాయి

అనంతరం చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో చేనేత సొసైటీ కార్మికులతో చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించాలని అమలాపురం కలెక్టరేట్ నుంచి నల్ల వంతెన వరకు ఏర్పాటుచేసిన అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు.

అనంతరం అమలాపురం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో .. చేనేత కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో చేనేత సొసైటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చేనేత కార్మికులను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్మానించారు .

ఈ కార్యక్రమంలో చేనేత మరి జౌళి శాఖ అభివృద్ధి అధికారి ఎం రాజు , సహాయ అభివృద్ధి అధికారి ఏ వెంకటేశ్వరరావు, బండారులంక చేనేత సంఘం మాజీ చైర్మన్ పి వరదరాజులు,




హసన్బాద చేనేత సంఘం మాజీ చైర్మన్ డి ప్రకాష్, చేనేత సంఘాల మేనేజర్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అప్డేట్ అవ్వండి .. ఆన్లైన్ లో అమ్మకాలు జరపండి...




- 3 పేజి తరువాయి

దొంతం శెట్టి వీర వెంకట సత్యనారాయణ తో పాటు పదిమంది చేనేత కార్మికులను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేకి చేనేత జౌళి అధికారులు మెమెంటో అందించి సత్కరించారు. తొలుత ది పులుగుర్త చేనేత సహకార సంఘ పరిధిలో చేనేత సేవా కేంద్రం విజయవాడ వారి ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగినటువంటి జాతీయ చేనేత దినోత్సవంను ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి , రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ బి ధనుంజయ రావు, చేనేత సేవ కేంద్రం కి చెందిన అలోక్ రంజన్, డెవలప్మెంట్ ఆఫీసర్ జి కృష్ణ భాస్కర్, బి.తవిటి నాయుడు, కె.గంగరాజు, సొసైటీ సెక్రటరీ డి. వీర వెంకట సత్యనారాయణ, రాజు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిత్యలో ప్రారంభమైన ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం తరగతులు




**గండేపల్లి, పెన్ పవర్, ఆగస్టు 7 :** ఆదిత్య యూనివర్సిటీ (2024-2025) ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులను ప్రారంభించినట్లు డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సమావేశానికి ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్స్ లర్ డా. ఎన్. సతీష్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ డా. నల్లమిల్లి శేషారెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కాగా ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో చాన్స్ లర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ ఎం.బి. శ్రీనివాస్, డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డా. డోలా సంజయ్, ప్రో.వైస్ ఛాన్సలర్ అకాడమిక్స్ డా. ఎస్. రమాశ్రీ,రిజిస్ట్రార్ డా. జి. సురేష్ ,టెక్నికల్ హబ్ సి.ఈ.ఓ బాబ్జి నీలం పాల్గొన్నారు. డా. సతీష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు శుభాకాంక్షలు తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేస్తున్నాను అని తెలుపుతూ విద్యార్థి గా ప్రతి ఒక్కరు నిర్దిష్టమైన లక్ష్యాన్ని కలిగి ఉండాలని విద్యార్థుల లక్ష్య సాధనకు ఆదిత్య పరిపూర్ణమైన సహకారం అందిస్తుందని తెలిపారు. ఛాన్సలర్ డా. ఎన్. శేషారెడ్డి మాట్లాడుతూ ఆదిత్య లో చేరిన ప్రతీ ఒక్కరికి మీ లక్ష్యం మల్టీ నేషనల్ కంపెనీ లో ఉద్యోగం అయితే బిటెక్ పట్టా తో పాటు మంచి వార్షిక వేతనం తో కూడిన ఉద్యోగ నియామక పత్రం అందిస్తాం... లేదా మీ లక్ష్యం అత్యున్నత యూనివర్సిటీ లో ఉన్నత చదువు అందుకు తగిన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. నిర్ణయం మీది అది చేరుకునే మార్గం చూపే బాధ్యత మాది ... అయితే అందుకు ఈ నాలుగు సంవత్సరాలు మా తో మీరు (విద్యార్థులు) నడవాలి. అందుకు తల్లిదండ్రులు వారి పూర్తి సహకారం అందివ్వాలి అప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకోగలం అని సూచించారు. గత విద్యా సంవత్సరంలో అత్యుతమ వార్షిక వేతనాలు 33.64 లక్షలకు పైబడి మరియు 33,30,29,27, 25 లక్షలకు పైబడి ఉద్యోగాలు సాధించిన వారు మీకు ఆదర్శం అని చెప్పారు. కొలువులు సాధించడం కష్టతరమైన నేటి రోజుల్లో సైతం 2636 కొలువులు సాధించడం ఆదిత్య ఘనతకు నిదర్శనం అని అన్నారు. డా.డోలా సంజయ్ మాట్లాడుతూ ప్రతి రోజు తప్పని సరిగా యూనిఫామ్ తో కళాశాలకు హాజరు కావాలని,74 శాతం హాజరు ఉండేలా చూసుకోవాలి కళాశాల క్రమశిక్షణకు భంగం కలగకుండా నడుచుకోవాలని సూచించారు. ఆదిత్య యూనివర్సిటీ అందిస్తున్న కోర్సులు ఇస్తున్న ప్రత్యేక శిక్షణ,వివిధ కంపెనీలతో అవగాహన ఒప్పందాలు, కళాశాల లో గల వివిధ సౌకర్యాల గురించి వివరిస్తూ .. ఆదిత్య విద్యార్థులు ఉన్నత కి అందిస్తున్న వివిధ రకాల ల్యాబ్,లైబ్రరీ,టెక్నికల్ హబ్ వంటి వాటిని సక్రమంగా వినియోగించుకొని విద్యార్థులు ఉ న్నత స్థాయి కొలువుతో బయటకు వెళ్లాలని వక్తలు అభిలషించారు.

## కెనాల్ రోడ్డు పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత


కమిషనర్ భావన ఐఏఎస్



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 7 :**కాకినాడ%-%సామర్లకోట కెనాల్ రోడ్డును పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత నగర ప్రజలపై ఉందని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ సూచించారు. బుధవారం ఉదయం ఆరు గంటల నుంచే కమిషనర్ వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా సామర్లకోట కెనాల్ రోడ్డును కమిషనర్ పరిశీలించారు. కెనాల్ రోడ్డులో చెత్త వేయకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సీఎస్సార్ నిధుల ద్వారా కాలువ వెంబడి ఏర్పాటు చేయబోయే ఫెన్సింగ్, ప్లాంటేషన్ పనులపై పలు సూచనలు చేశారు. అలాగే పారిశుధ్య పనుల తనిఖీల్లో భాగంగా పీఆర్ కళాశాల, డీఎంహెచ్ఓ పరిసర ప్రాంతాల్లో డస్ట్‌బిన్ల నిర్వహణ, చెత్త సేకరణ పనులను పరిశీలించారు. వెహికల్ గార్బేజ్ లిఫ్టింగ్ వివరాలను ఎంహెచ్ఓ పృథ్వీచరణ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పితాని సూర్యనారాయణ మృతి తీరని లోటు

గొప్ప విద్యాదాత, పారిశ్రామిక వేత్తను కోల్పోవడం బాధాకరం



**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -7:**ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సోదరుడు పితాని సూర్యనారాయణ మృతి తీరని లోటు అని,గొప్ప విద్యాదాత, పారిశ్రామికవేత్త సూర్యనారాయణను కోల్పోవడం ఎంతో బాధాకరమని తెలుగుదేశం పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. బుధవారం ఉదయం పోడూరు మండలం కోమ్ముచిక్కాల పితాని సూర్యనారాయణ గృహంలో పితాని సూర్యనారాయణ చిత్రపటానికి పూలమాలకు వేసిన నివాళి అర్పించారు. పేద విద్యార్థులకు విద్యా అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో పెనుగొండలో ఎస్ వి కె పి జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసి విద్యా అవకాశాలు కల్పించారని అన్నారు. ఈ సందర్భంగా పితాని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. నివాళి అర్పించిన వారిలో ఎమ్మెల్సీ వంకా రవీంద్ర, రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, తాడేపల్లిగూడెం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి, మాజీ బీసీ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, మాజీ ఎమ్మెల్సీలు రెడ్డి సుబ్రమణ్యం,మాజీ ఎమ్మెల్యే బంగారు ఉషారాణి,ఆర్టీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మెంటే పార్థసారథి, వైసీపీ నాయకులు గుడాల గోపి పాలసత్తి రామిరెడ్డి జడ్పిటిసిఉప్పలపాటి సురేష్ బాబు, చేగొండి సూర్య ప్రకాష్ గణపతి నీడి రాంబాబు ఉండవల్లి సత్యనారాయణమూర్తి (చిన్ని) గణపతి నీడి రాంబాబు తదితరులు పితాని సూర్యనారాయణ చిత్రపటానికి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# బంగారు వరలక్ష్మి కానుక 2 లక్కీడ్రా విజేతలకు బహుమతులు అందజేత....

- కంబాల శ్రీనివాసరావు...



**దేవీపట్నం,పెన్ పవర్,ఆగస్టు7:** మండలంలో ఇందుకూరుపేట హైస్కూల్ గ్రౌండ్లో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం లక్కీ డ్రా కార్యక్రమం ప్రారంభించడం జరిగినది బంగారు వరలక్ష్మి కానుక టూకు ఈనెల రెండవ తేదీ నుంచి 5వ తేదీ వరకు ఇందుకూరుపేట గ్రామంలో స్థానిక రామాలయం మందిరం వద్ద రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది దేవీపట్నం మండలంలో వివిధ గ్రామాల నుంచి నుంచి సుమారు 1500 మంది స్త్రీమూర్తులు తమ పేర్లు నమోదు చేసుకోగా ఇందుకూరుపేట హైస్కూల్ గ్రౌండ్లో నిర్వహించిన లక్కీ డ్రాలో సుమారు 35మంది విజేతలగా నిలిచారు లక్కీ డ్రా లో గెలుపొందిన ఒక్కొక్కరికి 7,500 విలువ చేసే ఒక గ్రామ బంగారు వరలక్ష్మి డాలర్ ను ఉచితంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసు రావు మాట్లాడుతూ మహిళా భక్తుల్లో హైందవ చైతన్యం తీసుకురావాలని సంకల్పంతో ఈ మహోన్నత కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఉదయం 9 గంటలకు ప్రారంభం కావలసిన కార్యక్రమం విపరీతమైన కురిసిన వర్షం కారణంగా కార్యక్రమం ఆలస్యంగా ప్రారంభించవలసి వచ్చింది వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వందలాదిమంది మహిళలు రావడం చాలా సంతోషకరమైన విషయం అని తమ రామసేన ట్రస్ట్ ద్వారా ధార్మిక ఆధ్యాత్మిక కార్యక్రమము లు నిర్వహించడం జరుగుతున్నదని ఆపదలో ఉన్న వారికి సహాయ సహకారాలు అందించడం తమ దగ్గరికి ఆపదంటూ ఎవరు వచ్చినా తప్పకుండా సహాయం చేసి పంపడం మా ధర్మమని హిందూ సాంప్రదాయాన్ని పరిరక్షణ సమాజ అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం తాను పుట్టి పెరిగిన గోకవరం తో పాటు ఇతర గ్రామాలు రంపచోడవరం దేవీపట్నం శ్రీరంగపట్నం కోరుకొండ వంటి గ్రామాల్లో దేవాలయం అభివృద్ధికి తన వంతు సహాయంగా కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నానని ఇందులో భాగంగానే వరలక్ష్మీ వ్రతం సందర్భంగా అనేక గ్రామాల్లో వరలక్ష్మి రూపును కానుకగా ఇవ్వడం జరుగుతుందని తాను ఏ మతానికి వ్యతిరేకం కాదని తనకు హిందూ ముస్లిం క్రిస్టియన్ అందరూ నాకు సమానమని కులమత బేధాలు నాకు పట్టింపు కాదని అభాగ్యులను ఆదుకోవడం నా ధర్మం అని అలాగే భర్త లేని నిరుపేద మహిళలకు ప్రతినెల బస్తా బియ్యం ఇవ్వడం వృద్ధులకు అనాధలకు బియ్యం బస్తాలు ఇవ్వడం ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం తమ ప్రధాన కర్తవ్యం గా పని చేస్తున్నామని తాము భవిష్యత్తులో అనేక కార్యక్రమం లు చేపట్టబోవుచున్నామని సభా ముఖంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన ట్రస్ట్ సభ్యులు మామిడి అయ్యప్ప తామర్ల రాంబాబు ఇ నకోటి బాపన్న దొర వరసాల ప్రసాదు డాక్టర్ వల్లూరి జగన్నాథ రావు శర్మ విహెచ్పి సభ్యులు రావిపాటి గోవిందు దేవీపట్నం మండల బిజెపి అధ్యక్షులు కారం రామన్న దొర జనసేన మండలం అధ్యక్షులు చారపు రాయుడు, ఈత శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# బి జే పి పదాధికారుల సమావేశం




**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 7:**భారతీయ జనతా పార్టీ కాకినాడ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రాంకుమార్ ఆధ్వర్యంలో జిల్లా పదాధికారుల సమావేశం జరిగింది .ఈ కార్యక్రమానికి అతిథులుగా హర్ గర్ తిరంగ రాష్ట్ర ఇన్చార్జ్ పి కాశీ విశ్వనాథరాజు, రావూరి సుధ , వేటుకూరి సూర్యనారాయణ రాజు, పెద్దిరెడ్డి రవికిరణ్, ముత్త నవీన్ కృష్ణ , సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి పాల్గొని భారతీయ జనతా పార్టీ బలోపేతం దిశగా సూచనలు చేశారు. ప్రతి నెల ఒకరోజు కాకినాడ పార్లమెంట్ పరిధిలోని జిల్లా ఆఫీసులో భారతీయ జనతా పార్టీ సభ్యులు ప్రజల యొక్క సమస్యలను తెలుసుకునీ పరిష్కరించాలని తెలిపారు.హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు బూత్ స్థాయిలో ప్రతి ఇంటి పైన భారతదేశపు జండా ఎగురవేసి సెల్ఫీ తీసుకొని సోషల్ మీడియాలో దేశభక్తిని చాటే విధంగా ప్రచారం చేయాలని తెలిపారు. ఆగస్టు 14న మన దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చి బలిదానమైన దేశభక్తులకి నివాళులు అర్పిస్తూ వారి త్యాగఫలాన్ని ప్రజలకు తెలియపరచాలని సూచన చేశారు. ఆగస్టు 15 ప్రతి ఒక్కరు బూత్ స్థాయిలో పతాక ఆవిష్కరణ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో దాట్ల సూర్యనారాయణ రాజు, పైడా కృష్ణమోహన్, కొక్కిలిగడ్డ గంగరాజు, ఇంజనీర్ గట్టి సత్యనారాయణ, కొండేటి గంగాధర్, తుమ్మల పద్మజ, పెండెం శ్రీదేవి,విశ్వనాథపల్లి శ్రీనివాస్ రాజు,రాష్ట్ర నాయకులు ,జిల్లా నాయకులు మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.


# ఎమ్మెల్సీ ఎన్నికల వేళ వైసీపీకి కూటమి మాస్టర్ స్ట్రోక్

**విశాఖపట్నం పెన్ పవర్ ఆగస్ట్ 7 :** జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో కూటమి హవా కొనసాగుతోంది. కూటమికి 10కి 10 స్థానాలు దక్కాయి. ఏడుగురు సభ్యులకు 60కి పైగా ఓట్లు దక్కాయి. అయితే.. కౌంటింగ్ సమయంలో వైసీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. మెజార్టీ స్థానాలు వైసీపీకే ఉన్నా 10కి 10స్థానాలు దక్కించుకోవడంలో కూటమి ప్లాన్ వర్కౌట్ అయ్యింది.

అయితే..టీడీపీ కార్పొరేటర్లు దొంగ ఓట్లు వేశారని వైసీపీ ఆరోపణలు చేస్తోంది. బ్యాలెట్ పేపర్లపై పెన్సిల్ గీతలు ఉన్నాయని ఆ ఓట్లను తీసేయాలని వైసీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ ఆరోపించారు. కౌంటింగ్ కేంద్రం దగ్గర బైటాయించి నినాదాలు చేశారు

విశాఖలో మొత్తం 98 డివిజన్లు ఉండగా.. ప్రస్తుతం 97 మంది కార్పొరేటర్లు ఉన్నారు. సీపీఎం కార్పొరేటర్ ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. మొత్తం ఓట్లు 96 ఉండగా.. వైసీపీకి 58 మంది, టీడీపీకి 29 మంది బలం ఉంది. జనసేనకు ముగ్గురు, నలుగురు ఇండిపెండెంట్ లు ఉన్నారు. సీపీఐ, సీపీఎం, బీజేపీ నుంచి ఒక్కొక్క కార్పొరేటర్ ఉన్నారు. అయితే ఇటీవల 17 మంది కార్పొరేటర్లు వైసీపీకి గుడ్ బై చెప్పారు.

# తల్లిపాలను బిడ్డకు అందించడంలో నిర్లక్ష్యం చేయకండి...





## ఎమ్మెల్యే నల్లమిల్లి...

**అనపర్తి,పెన్ పవర్,ఆగస్టు 7.**మహిళలు బాలింతలుగా ఉన్నప్పుడు తల్లిపాలులను బిడ్డకు అందించడంలో నిర్లక్ష్యం వహించకూడదని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం అనపర్తి నియోజకవర్గ నాలుగు మండలాలలో ఐసిడిఎస్ పరిధిలో గర్భిణీ స్త్రీలు అందరికీ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసిడిఎస్ పిఓ సిహెచ్ నిర్మల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. తల్లిపాలను పూర్తిస్థాయిలో తాగి పెరిగిన ఏ వ్యక్తి అయినా దృఢంగానో బలంగాను మానసికంగా ఎంతో శక్తివంతంగానూ ఉండడానికి అవకాశం ఉందన్నారు. సమస్య ఎదురైనప్పుడు పరిస్థితులు సంక్లిష్టత ఏర్పడినప్పుడు తల్లిపాలు తాగిన వ్యక్తి సరైన సమయంలో సరైన నిర్ణయాన్ని తీసుకుని సమస్య నుంచి బయటపడగలడనే విషయం మానసిక శాస్త్రం కూడా చెబుతుందన్నారు. తల్లిపాలు ఇవ్వడంలో ఏ తల్లి నిర్లక్ష్యం చేయరాదని తల్లి పాలు అందించడం ద్వారా తల్లి బిడ్డల మధ్య విడదీయరాని అనుబంధం ఏర్పడుతుందన్న విషయాన్ని కూడా తల్లులు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. పౌష్టికాహార లోపంతో తన బిడ్డలు ఆరోగ్యపరంగా ఇబ్బంది పడుతున్నారు అన్న బాధ ఏ తల్లికి కలగకుండా ఉండేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పుట్టే బిడ్డల పైన, ఆ తల్లుల పైన ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని గర్భం దాల్చిన దగ్గర నుంచి మంచి పౌష్టికాహారాన్ని అందించడానికి కృషి చేస్తున్నాయన్నారు. సీమంతాలు చేసుకున్న మహిళలు ప్రసవానంతరం చిన్నారులకు ఏ విధమైన వైద్య సహాయం అవసరమైన కుతుకులూరు కు చెందిన పులగం తిరుమల రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ శ్రీనివాస చిల్డ్రన్ హాస్పిటల్ వైద్యులు మీకు ఉచితంగా సేవలందించడానికి సిద్ధంగా ఉన్నారని అవసరమైన వారు వారి సేవలను వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం సుమారు 50 మంది గర్భిణీ స్త్రీలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పండ్లు పలహారాలు, చీర సారేలతో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి సీమంత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి, బిక్కవోలు, పెదపూడి మాజీ ఎంపీపీలు కర్రి శేషారత్నం, బేరా వేణమ్మ, జుత్తుగా సూర్య కుమారి, కూటమి నాయకులు అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సభ్యులు



## సమస్యల పరిష్కారం కోరుతూ


## వినతి పత్రం అందజేత

**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -7:**ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పశ్చిమ గోదావరి జిల్లా యూనిట్ బృందం కలెక్టర్ చదలవాడ నాగరాణిని మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరు ఛాంబరులో బుధవారం ఉద్యోగుల సంఘం జిల్లా యూనిట్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు జిల్లా కలెక్టరును కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఉద్యోగ సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులను జిల్లా కలెక్టరు ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఉద్యోగుల సమస్యలను పరిష్కారం కోరుతూ కలెక్టర్ కు ప్రతిపత్రం అందజేశారు. మెమొరాండంలో పొందుపరిచిన సమస్యలను కలెక్టర్ పరిశీలించి సంఘాలను

వివరములు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ ను కలిసిన వారిలో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్.యస్.యన్. రాజు, కార్యదర్శి పి.చంద్రమౌళి, మహిళా ఉపాధ్యక్షురాలు యస్.మానస అసోసియేట్ అధ్యక్షులు యం. మోహన రావు, సబ్ ట్రెజరీ అధికారి ఏ.రవి వర్మ, సభ్యులు మహమ్మద్ అజిఫర్ ఆలీ, పి.యస్.యస్. ప్రసాద్బాబు, తదితరులు పాల్గొన్నారు.

# జి.జి.హెచ్ ద్వారా 86 మందు డయేరియా రోగులకు చికిత్స

- జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 7 :**గడిచిన జూలై మాసంలో కాకినాడ పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షాలు, కలుషితమైన నీరు, ఆహారం తీసుకోవడం కారణంగా అతీసారం(డయేరియా) కి గురైయ్యారైన 86మందికి కాకినాడ ప్రభుత్వాసుపత్రి ద్వారా చికిత్స అందించినట్లు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.వర్షాలు, కలుషితమైన నీరు, ఆహారం తీసుకోవడం కారణంగా అతీసారం వ్యాధి బారిన పడుతున్నారన్నారు. వాంతులు, నీళ్ల విరోచనాలు, పొట్ట నొప్పి, అతి నీరసం ఈ వ్యాధి లక్షణాలని ఇది త్వారితగతిని వ్యాప్తి చెందడం వలన అనేక మంది ఆసుపత్రుల పాలయ్యారని ఆమె తెలిపారు. జీజీహెచ్ లో అడ్మిట్ అయిన 86 మందిలో 11 మందికి తీవ్రమైన అస్వస్థతతో పాటు ప్రాణాపాయ స్థితిలో మూత్రపిండాలు (కిడ్నీ) ఇబ్బందికి గురయ్యారన్నారు. విరికి జనరల్ మెడిసిన్ విభాగం డాక్టర్స్ అధ్యర్యంలో డయాలసిస్, స్లైడ్ విధానాలతో చికిత్స అందించడంతో పాటు నిరంతరం ఐసియు పర్యవేక్షణలో సేవలు అందించి వారిని సంపూర్ణ ఆరోగ్యంతో డిశ్చార్జ్ చేసినట్లు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి తెలిపారు. ఈ అతిసార వ్యాధితో పాటు వాళ్ళకున్న ఇతర రుగ్మతలు (గుండె ఇబ్బంది, మధుమేహం) మొదలగు వాటికి కూడా మెడికల్ ఐసీయులో చికిత్స చేసి డిశ్చార్జ్ చేశామన్నారు.

# అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్ల పై నిఘా

## ఆర్డీవో ఇట్ల కిషోర్

**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 7 :**గర్భస్థ పిండ ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్ల పై నిఘా పెట్టినట్లు కాకినాడ రెవెన్యూ డివిజన్ అధికారి ఇట్ల కిషోర్ తెలిపారు.బుధవారం కాకినాడ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో ఐ.కిషోర్, వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశు సంక్షేమ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి డివిజన్ స్థాయి పీసీ, పీఎన్డీటీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఆడ శిశువు పట్ల వివక్షతతో జరిగే భ్రూణ హత్యలను నివారించడంతో పాటు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం అమలుకు పటిష్ట చర్యలు చేపట్టాలని, చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్ట రీత్యా నేరమని, డివిజన్ స్థాయిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. కాకినాడ డివిజన్ స్థాయిలో గుర్తింపు పొందిన మొత్తం 111 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని, ఇందులో 11 ప్రభుత్వ ఆసుపత్రిలలో ఉన్నాయన్నారు. ఏప్రిల్ నెల నుంచి జూలై నెల వరకు 2 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా 106 స్కానింగ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. పిండ లింగ నిర్ధారణ చట్టంపై ప్రతి గ్రామ స్థాయిలో వైద్య ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ, స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆర్డీవో తెలిపారు. డి.ఐ.ఓ(ఇంచార్జ్), డా. ఆర్.శ్రీనువాస నాయక్ మాట్లాడుతూ గత మీటింగ్ కు సంబంధించిన అంశాలను కమిటీ ముందు చర్చించి మరియు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఈ చట్టం గురుంచి ప్రచారం చేస్తామని ఏదైనా స్కాన్నింగ్ సెంటర్లో అవకతవకలు గుర్తించిన యెడల టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 33 665 కు తెలియజేయాలని తెలిపారు.సమావేశంలో రేడియాలజిస్టు (అసిస్టెంట్ ప్రొఫెసర్), జిజిహెచ్, డా.న్యూరిష బేగం, కాకినాడ, పెద్దాపురం, తాళ్ళరేవు సీడీపీవోలు జి.ఉష, ఏ.జ్యోతి, డి.సుజాత, ఐసీడీఎస్ సూపర్వైజర్,ఎన్. పద్మశ్రీ,( ఐసీడీఎస్ సూపర్వైజర్, కాకినాడ, హెల్త్ ఎడ్యూకేటర్స్ పి.సత్యవతి, మానిటరింగ్ కన్సల్టెంట్ ఎల్. శృతి, ఓ.వెంకటేశ్వర్లు, ఎమ్.పి.హెచ్.ఏ పాల్గొన్నారు.




# తాళ్ళపూడి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణ



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఆగష్టు 7:**తాళ్ళపూడి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా రామకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

నూతనంగా స్టేషన్ కు వచ్చిన ఎస్సైకు స్టేషన్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలకు ఏ ఒక్కరూ విఘాతం కలిగించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలో గంజాయి, మత్తు పదార్థాల వంటి వాటి జోలికి యువత వెళ్లకుండా అవగాహన సదస్సులు నిర్వహిస్తామని, అలాగే అక్రమ గంజాయి తదితర వాటిపై నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. మండలంలో ప్రజలు శాంతియుత వాతావరణంలో జీవనం సాగించేందుకు కృషి చేస్తామని ఎస్సై రామకృష్ణ తెలిపారు. అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలించారు.

# పెద్దాపురం సిఐగా క్రాంతి కుమార్ బాధ్యతలు స్వీకరణ



**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 7:** పెద్దాపురం నూతన సర్కిల్ ఇనస్పెక్టర్ గా టి. క్రాంతికుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

ఇంతవరకు ఇక్కడ సిఐగా పనిచేసిన వై. రవికుమార్ విఆర్ ఏలూరు రేంజ్ కి బదిలీ అయ్యారు. క్రాంతికుమార్ గతంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గొల్లపాలెం, మండపేట, ఐ.పోలవరం, అమలాపురం టౌన్ పోలీస్ స్టేషన్లలో ఎస్ఐగా విధులు నిర్వర్తించి 2023లో సీఐగా పదోన్నతిపై ఏలూరు జిల్లా జీలుగుమిల్లి బదిలీ అయ్యారు. జీలుగుమిల్లి సర్కిల్ లో సిఐగా పనిచేస్తూ బదిలీపై ఇప్పుడు పెద్దాపురం వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక విలేఖరులతో సిఐ క్రాంతికుమార్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. బాధ్యతలు స్వీకరించిన సీఐకు పెద్దాపురం ఎస్ఐ వి. మౌనిక, సిబ్బంది అభినందనలు తెలిపారు. అనంతరం డీఎస్పీ కె. లతాకుమారిని సీఐ మర్యాదపూర్వకంగా కలిశారు.

# పౌర సేవల కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు



**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 7 :** పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో ప్రజల సౌకర్యార్థం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమీషనర్ కె వి.పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, నీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణకు సంబంధించిన సేవలు అందించేందుకు టోల్ ఫ్రీ 08852-242100 నెంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని ఆమె తెలిపారు.

# నైపుణ్యమే ప్రగతికి మార్గం






- అయ్యగారి మాధవి, అసోసియేట్ డైరెక్టర్
- ఆదిత్య డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో యాక్సెంచర్ మీట్ -2025

**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 7 :**స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో బెంగళూరు యాక్సెంచర్ బృందం వారిచే "యాక్సెంచర్ మీట్ ఈవెంట్ -2025" నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో "యాక్సెంచర్ మీట్ ఈవెంట్ -2025" ఘనంగా జరిగింది. లక్ష్మి నారాయణ నగర్ లో గల వి ఎస్ ఆర్ కన్వెన్షన్లో సుమారు వెయ్యి మంది డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులతో జరిగిన ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన ఆదిత్య డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి మాట్లాడుతూ" డిగ్రీతోపాటు ఉద్యోగం అనే లక్ష్యంతో సాగుతున్న ఆదిత్య డిగ్రీ కళాశాలలలో క్యాంపస్ ఇంటర్వ్యూలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, డిగ్రీలో చేరిన మొదటి రోజు నుండి క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తామని అన్నారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన యాక్సెంచర్ అసోసియేట్ డైరెక్టర్ అయ్యగారి మాధవి మాట్లాడుతూ యాక్సెంచర్ కంపెనీ గురించి, తమ కంపెనీలో ఎంపిక ప్రక్రియ,పనిచేసే వాతావరణం గురించి విద్యార్థులకు వివరించారు. గౌరవ అతిధిగా విచ్చేసిన యాక్సెంచర్ రిక్రూటింగ్ సీనియర్ ఎనలిస్ట్ హెచ్ మంజుల విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. కృత్రిమ మేధ,

కోడింగ్ భాషలకు సంబంధించిన సాంకేతికత అంశాలను తెలియజేశారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలలో విద్యార్థులకు కంపెనీ ఆధారిత శిక్షణ ఇస్తామని, ఆదిత్య అంటేనే ఉద్యోగాలనే స్థాయికి డిగ్రీ విద్యను తీసుకువచ్చామని అన్నారు.ఈ విధమైన సదస్సుల వలన కంపెనీ ఆశించే విద్యార్థులను తయారు చేయవచ్చని అన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన యాక్సెంచర్ కంపెనీ ప్రతినిధులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి సత్కరించి, ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, ప్లేస్మెంట్ ఆఫీసర్స్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐగా అశోక్ బాధ్యతలు




**ఆలమూరు, పెన్ పవర్, ఆగస్టు 07:**ఆలమూరు పోలీసు స్టేషన్లో సబ్ఇన్స్పెక్టర్గా ఎం.అశోక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం, గంజాయి తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ శ్రీను నాయక్ జిల్లా పోలీస్ కార్యాలయంకు వేకెన్సీ రిజర్వుడు కు సాధారణ బదిలీపై వెళ్ళారు.

## తాడేపల్లిగూడెం, పెంటపాడు ఎమ్మార్వోలుగా సునీల్ కుమార్, శ్రీనివాసరావు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగష్టు 7:**తాడేపల్లిగూడెం, పెంటపాడు ఎమ్మార్వోలు గా సునీల్ కుమార్, శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గూడెం ఎమ్మార్వో సునీల్ కుమార్ మాట్లాడుతూ తాను గుడ్లవల్లేరు నుండి బదిలీపై ఇక్కడికి వచ్చానని తెలిపారు. అంతకు ముందు ఎలమంచిలి ఎమ్మార్వో గా పని చేశానని తెలిపారు. ప్రజలకు అవసరమయ్యే వివిధ సర్టిఫికెట్లను త్వరితగతిన ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇటీవల వచ్చిన వరదల కారణంగా నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి నష్టం అంచనాలు తయారు చేస్తున్నారని చెప్పారు. ఎమ్మార్వో సునీల్ కుమార్ ను సూపరింటెండెంట్ శివశంకర్, వీఆర్వోలు ఆఫీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## విద్యుత్తు సరఫరా నిలిపివేత

**కాజులూరు, పెన్ పవర్, ఆగస్టు 7:** మండల పరిధిలో ని పలు గ్రామాల్లో 8వ తేదీ శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఎలక్ట్రికల్ ఏఈ సూర్యనారాయణ తెలిపారు. 33/11 కెవి గొల్లపాలెం సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి ఇండస్ట్రీయల్ లీడర్స్ పరిధిలోని గ్రామాలైన కాజులూరు ,అయితపూడి,తిప్పరాజుపాలెం ,శీల, మేకలగరువు, పల్లిపాలెం తదితర గ్రామాల్లో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం1గంట వరకు సరఫరా నిలిపివేయడంజరుగుతుందన్నారు.

అలాగే పల్లిపాలెంలోని ఆక్వా, ఇండస్ట్రీయల్ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని ఏఈ తెలిపారు.ట్రి ట్రిమ్మింగ్, మరమ్మత్తులలో భాగంగా సరఫరా నిలిపివేయడం జరుగుతుంద న్నారు.కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పని చేయాలి





ఎంపీపీ కృష్ణారెడ్డి

**గంగవరం ,పెన్ పవర్, ఆగస్టు 7:**మండలంలోని సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ మండలం అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కృష్ణారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మండలంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలు జరుగుతున్న కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యురాలు బేబీరత్నం మాట్లాడుతూ సమస్యలు పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎంపీడీఓ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతీ గ్రామ సచివాలయం పరిధిలోని అన్ని గ్రామాల్లో సమస్యలపై కార్యదర్శులు దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా వైస్ఎంపీపీ కుంజం గంగాదేవి, ఎంపీటీసీ సభ్యులు వెంకటలక్ష్మి, కనకలక్ష్మి, పండా ఆదినారాయణ, సర్పంచ్లు కలుముల అక్కమ్మ, బి. రామలక్ష్మి, బి.శివ, రమణమ్మ, తమ్మన్నదొర, తదితరులు గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ భావన, ఎంఇఓ.2 మల్లేశ్వరరావు, ఉపాధి హామీ పథకం ఏపీఓ ప్రకాశ్, వ్యవసాయాధికారి విశ్వనాథ్, వెలుగు ఏపీఎం జేమ్స్ వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## కోచింగ్ తీసుకునే వారంతా నూటికి నూరు శాతం ఉద్యోగాలు సాధించాలి





జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 7:** స్థానిక గోకవరం రోడ్ లోని కాపు కళ్యాణ మండపంలో జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న ఉచిత టెట్, డీఎస్సీ కోచింగ్ సెంటర్ లో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా బుధవారం తెలుగు మెటీరియల్ అందజేశారు. మరో మూడు రోజుల్లో మొత్తం మెటీరియల్ కోచింగ్ కి వచ్చే అభ్యర్థులందరికీ అందజేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ నీలం చక్రధర్ తెలియజేశారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ నియోజకవర్గంలోని టెట్, డీఎస్సీలో ఉచిత కోచింగ్ తీసుకుని నూటికి నూరు శాతం టీచర్స్ గా ఉద్యోగం సాధించాలని దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమం తీసుకున్నామన్నారు. 512 మంది ఇక్కడ స్టూడెంట్స్ కోచింగ్ తీసుకుంటున్నారని వీరందరికీ ఉచిత భోజనం, మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. వీరందరూ టీచర్స్ గా ఉద్యోగాలు సాధించి జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్తకొండ బాబు, బస్వా చిన్న బాబు, తోలేటి సూర్యనారాయణ, గద్దె మారుతి, మండపాక అప్పన్న దొర, సిహెచ్. యస్. వి. ప్రసాద్, ఉదయ భాస్కర్ చౌదరి, సురేష్, బాలాజీ, సిహెచ్ బొడ్డు దొర, అడపా తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ మంచి దిగుబడినిస్తుంది



- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 7:** స్థానిక గోకవరం రోడ్డులో పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ పెద్దాపురం వారి ఆధ్వర్యంలో ఉద్యాన శాఖ కాకినాడ జిల్లా నేతృత్వంలో బుధవారం ఆయిల్ ఫామ్ తోటల విస్తరణ మహోత్సవం 2024 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ తోటల విస్తరణ మహోత్సవం మన ప్రాంతంలో ఏర్పాటు చేసిన వారిని అభినందిస్తున్నానన్నారు. కొన్ని అపోహల కారణంగా రైతులు ఈ తోటలు వేయడానికి ముందుకు వచ్చే వారు కాదని నేను మొట్టమొదటిగా 30 సంవత్సరాల క్రితం ఆయిల్ ఫామ్ 12 ఎకరాలు వేయడం జరిగిందని దీనిపై అధ్యయనం కోసం సింగపూర్ కూడా వెళ్లాలని అన్నారు. అప్పుడు నాకు తెలిసింది మన నేలలో తాడిచెట్టు, కొబ్బరి చెట్టు ఈత చెట్టు మాదిరిగానే ఆయిల్ ఫామ్ చెట్టు కూడా దిగుబడి బాగా ఇస్తుందని దీనికి నీరు ఆహారం సరిగ్గా అందించినట్టయితే మంచి దిగుబడి ఇస్తుందని ఇప్పుడు నియోజవర్గం 15వేల ఎకరాలు ఆయిల్ ఫామ్ తోటలు ఉన్నాయని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎన్ మల్లికార్జునరావు, జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి వర ప్రసాద్, పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ డిజిఎం ప్రకాష్, ఎస్వీఎస్ అప్పలరాజు, కోలచ్చయ్య దొర, జడ్పిటిసి బిందు మాధవి, మారిశెట్టి భద్రం, దాసరి తమన్న దొర, వీరం రెడ్డి కాశిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, జగ్గంపేట ,గండేపల్లి ఉద్యాన అధికారి లావణ్య, కిర్లంపూడి ఉద్యాన అధికారి శ్రీవల్లి అధిక సంఖ్యలో రైతులు, గ్రామ ఉద్యాన సహాయకులు పామాయిల్ అధికారులు పాల్గొన్నారు.

## మార్పు మనతోనే మొదలు కావాలి

- రిటైర్డ్ ఐఎఫ్ ఎస్ అధికారిణి సి . రామలక్ష్మి
- జేఎన్టీయూకె లో "జాతి నిర్మాణంలో మహిళల యొక్క పాత్ర " అనే అంశంపై ప్రేరణ కార్యక్రమం






**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 7 :**జెఎన్టీయుకె ప్రాంగణంలో బుధవారం ఉదయం అలూమ్ని అడిటోరియం నందు మొదటి సంవత్సరం బిటెక్, మెడికల్ విద్యార్థులకు " జాతి నిర్మాణంలో మహిళల యొక్క పాత్ర " అనే అంశంపై అండక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించారు .కార్యక్రమానికి ఇన్చార్జి ఉపకులపతి ప్రొ . కెవిఎస్.ముర ళీకృష్ణ విశిష్ట అతిథిగా రిటైర్డ్ ఐఎఫ్ ఎస్ అధికారిణి సి.రామలక్ష్మి విచ్చేయగా గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ . కెవి . రమణ , డైరెక్టర్ ప్రొ . ఎం . స్వరూపారాణి , ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్ రావు , వైస్ ప్రిన్సిపాల్ ప్రొ .యు.వి . రత్నకుమారిలు విచ్చేశారు . యుసిడె పెట్రోలియం ఇంజనీరింగ్ విభాగాధిపతి డా.కె . కృష్ణభాస్కర్ , కెమిస్ట్రీ విభాగాధిపతి డా.ఎస్ . సత్యవేణిలు కో - ఆర్డినేటర్లుగా వ్యవహరించారు .ఈ సందర్భంగా ముఖ్యఅతిథి ప్రొ . కెవిఎన్ . మురళీకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జెఎన్ఎయుకెలో విద్యనభ్యసించి ఎంతో మంది ఐఏఎస్ , ఐపిఎస్ వివిధ రంగాలలో ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని ,వారిని స్పూర్తిగా తీసుకుని భవిష్యత్తును ఉన్నతంగా మలచుకోవాలన్నారు . జెఎన్టియుకె యుసిఐకె కళాశాలలో ప్రవేశం పొందడం ఎంతో అదృష్టమన్నాడు.విశిష్ట అతిథి సి . రామలక్ష్మి మాట్లాడుతూ జీవితంలో తల్లిదండ్రుల యొక్క ప్రాముఖ్యత , విద్య , క్రీడల యొక్క ఆవశ్యకత , రాజకీయాలలో యువత నిర్వర్తించాల్సిన బాధ్యత , లింగ వివక్షత , ఎన్నికలలో మహిళల యొక్క పాత్రపై విశదీకరించారు.భారతీయ ఆర్థికాభివృద్ధిలో మహిళల ద్వారా అందే సుమారు 18 % ఉందని తెలిపారు . వివిధ రంగాలలో నిష్ణాతులైన మహిళల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు .ఇంద్రనూయి , నిర్మలా సీతారామన్,కాకినాడ వాస్తవ్యులైన దుర్గాబాయ్ దేశ్ ముఖ్ , డొక్కా సీతమ్మ , అంజలీ దేవి మొదలగు మహిళల నుంచి స్పూర్తి పొందాలన్నారు .తల్లిలా కూడా చూసుకునే తండ్రి ,తండ్రిలా కూడా కాపాడే తల్లులను గౌరవించాలన్నారు .భారతదేశంలో 8 శాతం ఉన్న మహిళా ఇంజనీర్లు ప్రస్తుతం 18 శాతానికి పెరిగారన్నారు.మిసైల్ ఉమెన్ ఆఫ్ ఇండియా జెస్సీ థామస్ సాధించిన సాంకేతిక అభివృద్ధిపై విషయ పరిజ్ఞానంపెంపొందించుకోవాలన్నారు . ఎవరిపై వారికి స్వీయ నమ్మకం ఉండాలని , వెదురులాగా ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండాలని , మార్పు మనతో మొదలు కావాలని పిలుపునిచ్చారు .సమయపాలన పాటించాలని , నీరు, ఆహారాన్ని వ్యర్థం చేయకూడదన్నారు . పట్టుదలతో ముందుకు సాగాలని , ఓటమికి భయపడకుండా లక్ష్యాన్ని చేరుకునేలా ప్రయత్నించాలని , ఒక ప్రణాళికను సిద్ధం చేసుకుని నిత్య విద్యార్థిలా కొత్త విషయాలపై పట్టు సాధిస్తూ ఆధునిక ప్రపంచీకరణ సవాళ్లను ఎదుర్కోవాలన్నారు .

అనంతరం ఇన్ ఛార్జి ఉపకులపతి ప్రొ . కెవి.ఎస్ . మురళీకృష్ణ , రెక్టార్ ప్రొ.కె.వి.రమలు అధికారులుసి . రామలక్ష్మిని సత్కరించారు .

ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ.కెవి . రమణ , ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్ , ఓఎస్డ్ ప్రొ.డి. కోవేశ్వరరావు , డైరెక్టర్లు , విభాగాధిపతులు , అధ్యాపకులు , యుసిఐకె , ఐడియల్ కాలేజీ , కైట్ కళాశాల , రంగరాయ మెడికల్ కళాశాలలకు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థులు , తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .ూా

## సోలార్ సిస్టంతో ఎన్నో లాభాలు



**అమలాపురం టౌన్ , పెన్ పవర్, ఆగస్ట్ 6:**కరెంట్ బిల్లు నుండి విముక్తి పొందడానికి కేంద్ర ప్రభుత్వం వినియోగదారులకు సోలార్ సిస్టమును తీసుకురావడం జరిగిందని ఇది వారికి మంచి సదా అవకాశమని ఆర్కే సోలార్ సిస్టం యాజమాన్యం ఎస్ రాజకుమార్ అభిమన్యు పేర్కొన్నారు. గురువారం అమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఆర్కే సోలార్ సిస్టం కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్ బిజిలి యోజన పథకం ద్వారా ఇంటి పైన సోలార్ పరికరాలు కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ కల్పించిందన్నారు. ఈ పథకం ద్వారా 78 వేల రూపాయల వరకు వినియోగదారులు సబ్సిడీ పొందవచ్చు అన్నారు. సోలార్ సిస్టం తీసుకున్న వారికి కొన్ని హామీలతో బాండ్ రూపంలో వినియోగదారుడికి అందిస్తామన్నారు. ఆర్కే కంపెనీ డీలర్ వారం రోజుల్లో 24 గంటలు వినియోగదారులకు అందుబాటులో ఉంటారని వినియోగదారుడు ఏదైనా సమస్య తమ కంపెనీకి మెయిల్ చేస్తే 48 గంటల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. వినియోగదారులు చాలా సిస్టం ద్వారా కోల్పోయిన యూనిట్లకు పరిహారం వారి ఖాతాకు జమ చేస్తామన్నారు. వారిచ్చే బాండు అయిదేళ్ళ వరకు చెల్లుబాటులో ఉంటుందని అభిమన్యు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, రాజారెడ్డి, పి నరసింహరాజు, ఎన్వి రంగారావు, సాయి సురేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు

# పోడూరు మండల పాస్టర్స్ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షునిగా రెవ. జి.ఎస్ కుమార్, సర్వ సభ్యుల ఏకగ్రీవ ఎన్నిక

**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -7:**పోడూరు మండల యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ సర్వసభ్య సమావేశం పోడూరులోని జీవముగల దేవుని ప్రార్థన మందిరంలో రెవరెండ్ ఎస్. యోసేపు రాజు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవరెండ్ జి ఎస్ సామ్యూల్ జాన్సన్ సేవకులకు గొప్ప దైవ సందేశాన్ని అందించారు. వర్తమాన పరిస్థితుల ఆధారంగా భవిష్యత్తు సేవా పరిచర్య, సేవా భారం, సేవకులు ఎదుర్కొంటున్న ప్రతికూల పరిస్థితులు, ప్రభు రాకడకు ఆత్మల రక్షణ తదితర అంశాలపై ఆయన సందేశాన్ని అందించారు. ఈ సమావేశంలో కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. పోడూరు మండల యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా రెవరెండ్ జి.ఎస్ కుమార్, ఉపాధ్యక్షులుగా బిడివి. ప్రసాద్
గౌరవ అధ్యక్షులుగా రెవరెండ్ సిహెచ్ సూర్యప్రకాష్, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ రెవరెండ్ బి ప్రకాష్ రాజు, ట్రెజరర్ రెవరెండ్ వై.కిషన్ కుమార్, జాయింట్ ట్రెజరర్ పాస్టర్ ఎన్.రాజబాబు కమిటీ సభ్యులు సిహెచ్. ఇశ్రాయేలు, దిగుమర్తి ఏసురత్నం, సిహెచ్.ఎన్ రాజు కె.నోవాహు, ఎన్ రాజబాబు, ఉండ్రు రత్నరాజు లను ఎన్నిక చేశారు . రెవరెండ్ ఆర్ శ్రీనివాసరాజు, రెవరెండ్ వి. చిట్టిబాబు, డ్రైవర్ రామానుజ ల మధు, రాము ఇంకా అనేక గౌరవ పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జిఎస్. కుమార్ మాట్లాడుతూ నూతన కమిటీ ఆధ్వర్యంలో పాస్టర్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. నూతన కమిటీకి రెవరెండ్ జి ఎస్ జాన్సన్ తదితరులు అభినందనలు తెలిపారు.



# స్వచ్ఛమైన తాగునీరందించాలి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగష్టు 7:**గత ఐదు సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సరైన తాగునీరు అందించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో ఆ సమస్య తలెత్తకుండా గ్రామాల్లో పూర్తిస్థాయిలో స్వచ్ఛమై న తాగునీరు అందించేందు కు ఏర్పాటు చేయాలని కోరారు. స్థానిక క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యేతో బుధవారం జడ్పీ సీఈవో కె ఎస్ సుబ్బారావు సమావేశమ య్యారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా మంచినీటి అవసరాలను గుర్తించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. నిధుల కోసం అవసరమైతే తాను స్వయంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలుస్తామ న్నారు. మంచినీరు అందించడంలో ఎలాంటి అలసత్వం వహించవద్దని ఆర్డబ్ల్యూఎస్ అధికారుల ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈలు, ఏఈలు, తాడేపల్లిగూడెం ఎంపీడీవో ఎస్ ఎస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్త్ ఇంటర్ అడ్మిషన్లపై విస్తృత ప్రచారం

అల్లూరి జిల్లా డీఈవో బ్రహ్మాజీరావు





**గంగవరం/ రంపచోడవరం ,పెన్ పవర్ ,ఆగస్టు 7:**ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం 2024 -25 అడ్మిషన్ల ప్రక్రియ పై క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి అడ్మిషన్లు అధిక సంఖ్యలో నమోదయ్యే విధంగా కృషి చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం 2024 -25 అడ్మిషన్ వారోత్సవాల్లో భాగంగా బ్రహ్మాజీరావు ,జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ శశి కుమార్ ,జిల్లా కోఆర్డినేటర్ నాగేంద్ర, ఏజెన్సీ డీఈవో మల్లేశ్వర రావు లతో కలిసి అడ్డతీగల లోని పలు ప్రభుత్వ కార్యాలయంలో వద్ద పర్యటించి గోడపత్రికలను అందజేశారు. అనంతరం రంపచోడవరంలో రంపచోడవరం, చింతూరు డివిజన్లో గల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్స్ సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా గోడ పత్రికలను ఆవిష్కరించి ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల లో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన మండల విద్యాశాఖ అధికారులు 11 మండలాల కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా కొండేపూడి సత్యనారాయణ..



**అమలాపురం టౌన్, పెన్ పవర్, ఆగస్ట్ 6:**బుధవారం ప్రెస్ క్లబ్ భవనంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో అధ్యక్షునిగా కొండేపూడి సత్యనారాయణ,గౌరవ అధ్యక్షులుగా చొల్లంగి అప్పాజీ కార్యదర్శుగా దొమ్మేటి వెంకట్, కోశాధికారిగా గారపాటి పండు బాబు,ఆర్గనైజింగ్ కడలి సూరిబాబు,ఉపాధ్యక్షులుగా కానుబోయిన దుర్గాప్రసాద్, పొలమూరి సురేష్, సంయుక్త కార్యదర్శిగా కుడుపూడి సుబ్బారావు,కార్యవర్గ సభ్యులుగా పెయ్యల వెంకటేశ్వరరావు,గుత్తుల మూర్తి,మోర్తా వెంకటేశ్వరరావు, ఊటాల చిరంజీవి,దడాల త్రిమూర్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు రంబాల సత్యనారాయణ . ముక్కామల చక్రధర్ వట్టికూటి గోవింద్. రెడ్డి బాబు తదితరులు పాల్గొన్నారు

# ఈ పంటలో సాగుదారుని పేరు నమోదు

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగష్టు 7:**ఈ పంటలో సాగు చేస్తున్న వ్యక్తి పేరు నమోదు చేయడానికి వ్యవసాయ శాఖ సన్నద్ధమైంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి స్పష్టమైన ఆదేశాలు ఆ శాఖకు అందాయి. ఈ ఆదేశాల మేరకు అసలు సాగుదారుడు పేరుతోనే ఈ పంట లో నమోదు చేయనున్నారు. భూ యజమానులు వేరే ప్రదేశాల్లో ఉండి వ్యవసా యం చేయకుండా ఉంటే వారి పేరును ఈ పంటలో నమోదు చేయబోమని ఆ శాఖ అధికారులు స్పష్టంగా చెబుతున్నారు. ఎవరైతే వాస్తవంగా భూమిని సాగు చేస్తున్నారో వారి పేరుని ఈ పంట లో నమోదు చేస్తారు. ఈ పంట ప్రస్తుత సార్వా కు మాత్రమే వర్తిస్తుంది. అది కూడా అసలు సాగుదారు డికి పంటపై మాత్రమే హక్కు ఉంటుంది, భూమిపై ఏ విధమైన హక్కు ఉండదు. ఒక్క సార్వా పంటకు మాత్రమే ఇది వర్తిస్తుంది. సాగుదారు ని వివరాలు, పంట, రకం , విస్తీర్ణం, నీటిపారుదల పద్ధతులు నమోదు చేస్తారు. అలాగే రైతు సాగుచేసే పొలం దగ్గరకు వచ్చి జియో ఫెన్సింగ్ ద్వారా పంట నమోదు చేస్తారు. పంట సాగు చేస్తున్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకో వాల్సి ఉంది. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందించే రాయితీ, విత్తనాలు, యంత్ర పరికరాలు, కౌలు దారులకు లోన్లు , వడ్డీ రాయితీలు ,పంట నష్ట పరిహారం, పంటల బీమా, ధాన్యం కొనుగోలు కనీస మద్దతు ధర ,పంట రుణాలు రైతులకు లబ్ధి చేకూరుతుంది. ప్రతి కౌలు రైతు సి సి ఆర్ సి కార్డు తీసుకోవాలని వ్యవసాయాధికారులు సూచించారు.

# చేనేత వస్త్రాలు కొనుగోలు చేసిన బిజెపి నేతలు





-చేనేత కార్మికులకు ఘన సన్మానం

**అమలాపురం టౌన్, పెన్ పవర్, ఆగస్ట్ 6:**అయినవిల్లి మండలం కె.జగన్నాధపురం గ్రామం లో చేనేత సొసైటీ వద్ద బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గనిశెట్టి వెంకటేశ్వరరావు ఆద్వర్యంలో చేనేత దినోత్సవం సందర్బంగా ప్రధాని మోడీ పిలుపు మేరకు చేనేత వస్త్రాలు కొనుగోలు చేసారు. ఈ సందర్భంగా గనిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చేనేత కార్మికులను ప్రోత్సహించడం మనందరి బాధ్యత అని అన్నారు. చేనేత కార్మికులకు అండగా నిలిచి నేతన్నలకు భరోసా ఇద్దాం అని అన్నారు. అనంతరం చేనేత కార్మికులకు శాలువాలు వేసి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు మిద్దె రవి రాజ్, యనమదల వెంకటరమణ, మల్లాది మల్లి బాబు మాస్టారు,డీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ అంకం వీర్రాజు, సొసైటీ మాజీ సెక్రటరీ పిచ్చిక చిన పల్లంరాజు, సీనియర్ చేనేత కార్మికులు కట్టా శ్రవణయ్య, చేనేత సొసైటీ స్టాప్ ఉప్పిగంటి శ్రీనివాస్, బాసిన మల్లేశ్వరరావు, శీలం కిట్టయ్య, నక్కిన సత్యనారాయణ, కారుపర్తి సత్తిబాబు, గోలకోటి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# మానవతా ఆధ్వర్యంలో ఉచిత దంత పరీక్షలు



**పెనుమంట్ర, పెన్ పవర్, ఆగస్టు 07:**ఆచంట మండల మానవతా సేవాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక బాలుర ప్రాథమిక పాఠశాల నందు రత్నాస్ డెంటల్ హాస్పిటల్ (పెనుగొండ, ఆచంట) డా.మేడపాటి మురళీ జోగి రెడ్డిచే విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు చేయుట జరిగింది. అనంతరం ఆయన విద్యార్థులకు దంత సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మానవతా సంస్థ చే విద్యార్థుల కు పేస్ట్ లు, బ్రెష్ లు అందించుట జరిగింది. ఈ కార్యక్రమంలో మానవతా ఆచంట మండల శాఖ అధ్యక్షులు కుక్కల లీలా ప్రసాదు, మండల శాఖ ఛైర్మన్ నంబూరి అంజిబాబు, ఉపాధ్యక్షులు బొక్కా రామకృష్ణ, కార్యదర్శి నిమ్మకాయల గంగా రామ్, కోశాధికారి తమ్మినీడి సత్యనారాయణ మూర్తి (విశ్రాంత ఉపాధ్యాయులు), సహాయ కార్యదర్శి మానేపల్లి వెంకటేశ్వర రావు (విశ్రాంత ఉపాధ్యాయులు) పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చనిపోయిన కొండచిలువ కు పంచనామా ఖననం



**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 7:** ఈనెల 6వ తేదీరాత్రి 7 గంటల సమయంలో గంగవరం గ్రామ శివారులో గ్రామస్తులు కొండచిలువను హతమార్చినట్లు లభ్యమైన సమాచారం మేరకు బుధవారం ఫోకస్ పేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కరుణాకర్ డిప్యూటీ తాసిల్దారు వీరభద్రరావు ఆధ్వర్యంలో సిబ్బంది గంగవరంలో పర్యటించి మృతి చెందిన కొండచిలువ ను గుర్తించి పూడ్చి వేయడం జరిగిందని ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎం కరుణాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. కొండచిలువను హతమార్చిన సమాచారం మేరకు ఉదయం కొండచిలువ మృత శరీరాన్ని గుర్తించి

డివిజనల్ ఫారెస్ట్ అధికారి భవిత ఆదేశాల మేరకు స్థానిక డిప్యూటీ తహసిల్దార్ వీరభద్రరావు ఆధ్వర్యంలో ఖ నన ప్రక్రియ నిర్వహించడం జరిగిందన్నారు. కొండచిలువను హతమార్చిన ముద్దాయిలు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. నిందితుల ఆచూకీ తెలియ రాలేదని విచారణ చేపడతామన్నారు. కొండచిలువ, ఉడుము, చిరుత, పెద్దపులి వంటి షెడ్యూల్( వన్ ) జంతువులను హతమారిస్తే ఏడు సంవత్సరాలకు తగ్గకుండా జైలు శిక్ష పడుతుందన్నారు. వన్యప్రాణులు కనిపిస్తే, వాటి వల్ల హాని అనిపిస్తే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బి నూకరాజు, బీట్ ఆఫీసర్లు డి జగదీష్, కే మనోహర్, డి పద్మ తదితరులు పాల్గొన్నారు.




# ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ కళాశాలను బలోపేతం చేస్తాం: జడ్పిటిసి ఉప్పలపాటి



**పెనుమంట్ర, పెన్ పవర్, ఆగస్టు 07:**
ప్రైవేట్ జూనియర్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బలోపేతం చేస్తామని ఆచంట జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఆచంటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల వ్యయ ప్రయాసలుతో వచ్చి గంటల తరబడి బస్టాండ్ లో నిలిచి కళాశాలలకు వెళ్లి రావాల్సి వస్తుందని ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలోనే జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జూనియర్ కళాశాలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఆచంట ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి మాట్లాడుతూ ప్రైవేట్ జూనియర్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు బోధన పై ప్రత్యేక దృష్టి పెట్టి, ఉత్తీర్ణత శాతంతో పాటు భవిష్యత్ విద్యపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యర్ర గొప్పల, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కేతా మీరయ్య, తమ్మినేడి ప్రసాద్ నెక్కంటి, జనసేన మండల అధ్యక్షులు జవ్వాది బాలాజీ నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన అమ్మవార్లకు చీర, సారె సమర్పించిన జ్యోతుల లక్ష్మీదేవి

**గండేపల్లి, పెన్ పవర్, ఆగస్టు 7:** గండేపల్లి మండలంలోని పలు గ్రామాలలో గ్రామ దేవతలను జ్యోతుల లక్ష్మిదేవి దర్శించుకున్నారు. ముందుగా గండేపల్లి మండలం మురారి గ్రామంలో గుబ్బలమ్మ తల్లిని దర్శించుకున్నారు. మొదటిరోజు గండేపల్లి మండలంలోని మురారి, గండేపల్లి, మల్లేపల్లి, సుబ్బయ్యమ్మ పేట, కే గోపాలపురం, ఉప్పలపాడు గ్రామాల్లోని అమ్మవార్లను దర్శించుకుని చీర,సారే సమర్పించారు. ఈ సందర్భంగా జ్యోతుల లక్ష్మి దేవి మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ అత్యధిక మెజార్టీలో విజయం సాధించిన సందర్భంగా గ్రామాలలో దేవతలకు సారే, చీర సమర్పించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, పరిమి బాబు, అడబాల భాస్కరరావు, బొల్లంరెడ్డి రామకృష్ణ, గండేపల్లి మండల టిడిపి యువ నాయకుడు జాస్తి వసంత్, తెలగరెడ్డి భద్రరావు, దొమ్మ శ్రీను, పిల్లా సత్తిబాబు, వల్లభశెట్టి కోటేశ్వరరావు, కొల్లు త్రిమూర్తులు, అవసరాల బాలసుబ్రమణ్యం, గద్దె అబ్బన్న, వెంపాటి రాజు, ఎలమాటి కాశి, పైల వెంకన్న, చిటికెల కన్నబాబు, సుంకవిల్లి రమేష్, మాగంటి బాబి, వెంపాటి రాంబాబు, ఉండవల్లి గోపి, కంటిపూడి సత్యనారాయణ, బొల్లిన వేణు, కంటిపూడి బుల్లిదొర, వీరమల్ల సూరిబాబు, తణుకు వీర వెంకట సత్యనారాయణ, తోట నాగేంద్ర బొండా శ్రీను బాబు, గొల్లవిల్లి అప్పలరాజు, గొల్లవిల్లి రాజు, కోనేటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి



జిల్లా కలెక్టర్ షాన్ మోహన్



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 7 :**కాకినాడ పోలీస్ పోలీస్ పెరిడ్ మైదానంలో ఆగస్టు 15న నిర్వహించనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి బుధవారం జిల్లా కలెక్టర్ షాన్ మోహన్..జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కాకినాడ కమిషనర్ భావన, రెవిన్యూ, రోడ్డు భవనాల శాఖల అధికారులతో కలిసి పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలనైనారు. ఇందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి వేడుకలను విజయవంతం చేయాలన్నారు. స్టేజ్ అలంకరణ, సీట్ల ఏర్పాటు, సౌండ్ సిస్టం, మైదానంలో అవసరమైన మేరకు మరమ్మతులు చేపట్టే విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా సరిచూసుకొని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పైలెట్ వాహనం, శకటాల ప్రదర్శనకు ఉపయోగించే వాహనాల ఫిట్ నెస్ చెక్ చేసుకోవాలన్నారు.మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ముందుగానే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, వేడుకల రోజు అందరికీ సరిపడా తాగునీరు సమకూర్చాలని చెప్పారు. పోలీసు, ఎన్.సి.సి. విభాగాల వారు గార్డ్ ఆఫ్ ఆనర్, పరేడ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై దృష్టి సారించాలని, సమన్వయం చేసుకోవాలని సూచించారు. వేడుకులకు వచ్చే అతిథులకు, సామాన్య ప్రజలకు, విద్యార్థులకు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని, ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు సరిచూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పరిశీలనలో అదనపు ఎస్పీ ఎంజేవీ.భాస్కర రావు, ఏఆర్ అదనపు ఎస్పీ బి.సత్యనారాయణ, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, రోడ్డు భవనాల ఎస్ఈ జీ కాంతు, జిల్లా పౌరసంబంధాల అధికారి డీ.నాగార్జున, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీ బాబురావు, మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ పీ.సత్యకుమారి, ఎంహెచ్వో డా.డి.పృద్విచరణ్ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భీమేశ్వర ఆలయంలో అభిషేకాలు పునప్రారంభం-మంత్రి సుభాష్





**కాజులూరు, పెన్ పవర్, ఆగస్టు 7:** శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి ఆలయంలో బుధవారం నుంచి పూజా కార్యక్రమాలు పున ప్రారంభమయ్యాయి. ద్రాక్షారామం గ్రామంలో వేంచేసి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం భీమేశ్వర స్వామి వారి దేవస్థానము నందు కేంద్ర పురావస్తు శాఖ వారు నిర్వహించిన మరమ్మత్తుల పనులు పూర్తి కావడంతో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కుటుంబ సభ్యుల సమేతంగా పాల్గొని సంప్రోక్షణ. కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రావణ శుద్ధ తదియ ఉదయం గణపతి పూజ, ఋగ్వేద పారాయణ, గర్భాలయ పూజలు, పరివార దేవతార్చనలు, కుంభాలు గోదర్శనం శాంతి హెూమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు సర్వదర్శనం ఏర్పాటు చేశారు. ఆలయ సంప్రోక్షణ పుష్పాలంకరణ , వివిధ ఏర్పాట్లు ఆలయ ట్రస్ట్ వాడ్రేవు సుందర్ రత్నాకర్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ భీమేశ్వర స్వామి ఆలయాన్ని పున ప్రారంభించడం ఎంతో అదృష్టం అన్నారు. భీమేశ్వర స్వామి ఆలయ అర్చకులు మంత్రిచే నీళ్లతో మాత్రమే అభిషేకాలు పున ప్రారంభించారు. ఏప్రిల్ 24వ తేదీన ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ వారు శివలింగం పాడైన సందర్భంగా మహా సంప్రోక్షణ చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఆర్కియాలజీ వారు తెలిపిన మేరకు మూడు మాసాలపాటు నేలతో మాత్రమే దేవస్థానం వారు అభిషేకాలు నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు స్పష్టం చేశారు. మాణిక్యాంబ అమ్మవారి పూజారి కార్యక్రమాలు యధావిధిగా కొనసాగుతాయని మంత్రి స్పష్టం చేశారు. ఆర్కియాలజీ విభాగం వారు ఆదేశాల మేరకు భక్తులంతా శిరసా వహించి సహకరించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి తారకేశ్వరరావు, ట్రస్టీ వాడ్రేవు సుందర రత్నాకర్ రావు, మేడి శెట్టి శేషారావు,ఆలయ అర్చకులు, మంత్రి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాల సాధనకు క్రమశిక్షణ అవసరం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగష్టు 7:**స్థానిక శశి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఇంజి నీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంజినీరింగ్ విద్యార్థినీ విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. గణపతి తొలి పూజతో కళాశాల ఛైర్మెన్ బూరుగుపల్లి వేణుగోపాల కృష్ణ, వైస్ ఛైర్మెన్ మేకా నరేంద్ర కృష్ణ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మహ్మద్ ఇస్మాయిల్, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మెన్ మాట్లాడుతూ తమ కళాశాలను కౌన్సిలింగ్ ద్వారా ఎంచుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను ఛేదించడానికి క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. వైస్ ఛైర్మెన్ మాట్లాడుతూ విద్యార్థులు సంస్కారాన్ని పెంపొందిం చుకొని అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షిం చారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో ఉన్న అత్యాధునిక సాంకేతిక మౌలిక సదుపాయాలను ఉపయో గించుకొని మంచి జ్ఞానం పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, తల్లిదం డ్రులు, అధ్యాపకులకు పాల్గొన్నారు.

## 2024 లో డీఎస్సీ ఉన్నట్టా? లేనట్టా? -ఎమ్మెల్సీ ఐ వి.




**అమలాపురం టౌన్, పెన్ పవర్ , ఆగష్ట్ 6:**ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు బుధవారం స్థానిక తిరుపతి కార్యాలయం లో విలేకర్లతో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో టెట్,మరియు డిఎస్సీ నిర్వహించకుండా,117 జీవో తో విద్యారంగం విధ్వంసం చేసిందని,నూతన ప్రభుత్వం టెట్ నిర్వహణ కోసం అక్టోబర్ 3 నుంచి 20 వరకు రోజు కు 2 సెషన్ల లో టెట్ నిర్వహించి నవంబర్ 2 న ఫలితాలు విడుదల చేసి నవంబర్ 3 న డిఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని చెబుతున్నది ఈ రకంగా చూస్తే 2024-2025 విద్యా సంవత్సరం లో కూడా డిఎస్సీ లేనట్లే అన్నట్టు అర్థమవుతుందని ఎమ్మెల్సీ ఐ వి అన్నారు.రాష్ట్ర పాఠశాల విద్యారంగంలో 7 ఏళ్ల కాలంలో డిఎస్సీ లేకపోవడంతో ఉపాధ్యాయుల తీవ్ర కొరత ఎదురుయిందని ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 117 జీవోను రద్దు చేసి విద్యా రంగాన్ని గాడి లో పెడతామని చెబుతూనే పని సర్దుబాటు చేస్తున్నదని చెపుతూ మరో వైపు ముఖ్యమంత్రి విద్యా వాలంటీర్లు నియామకాలకు ఆదేశించారు.విద్యా మంత్రి నారా లోకేష్ పాఠశాల వ్యవస్థ లో ఏ మార్పులు చేసేది ఉపాధ్యాయ సంఘాలతో,ఎమ్మెల్సీలతో చర్చిస్తామని చెప్పిన మాట ఏమయిందని ఎమ్మెల్సీ ఐ వి ప్రశ్నించారు.ు

# పట్టణ ప్రజలకు దడ పుట్టిస్తున్న దోమలు.





**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 7:** ఏలేశ్వరం పట్టణ ప్రజలకు దోమలు దడ పుట్టిస్తున్నాయి. ఇప్పటికే చాలామంది దోమ కాటు వల్ల అనారోగ్యం తో ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. అసలే వర్షాకాలం కావడంతో వైరల్ జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏలేశ్వరం నగర పంచాయతీ లో 20 వార్డులు ఉన్నాయి. వార్డుల్లో మురుగునీరు పోయే కాలువలు చెత్తాచెదారంతో నిండిపోయాయి. కొన్ని మురుగు కాలువలు శిథిలమయ్యాయి. దీంతో కాలువల్లో మురుగునీరు నిల్వలకు తోడు చెత్తాచెదారంతో పేరుకుపోయాయి. ఈ పరిస్థితులు దోమల పెరుగుదలకు దోహదం చేస్తుంది. రేయింబవళ్లు ఇళ్లల్లోకి దోమలు చొరబడడంతో ప్రజలు దోమకాటు బారిన పడుతున్నారు. దీంతో ప్రజలు మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, ఫైలేరియా, వైరల్ ఫీవర్ లు బారిన పడుతున్నారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలంటే ఇళ్లల్లోకి దోమలు చేరకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, దోమకాటు బారిన పడరాదని డాక్టర్లు పదేపదే రోగులకు చెప్తున్నారు. కానీ ఏలేశ్వరంలో ఏ వీధిలో చూసిన దోమల పోరే. నగర పంచాయతీ అధికారులు మురుగు కాలవల్లో ఇప్పటి వరకు ఏ విధమైన దోమల మందు పిచికారి చేయలేదు. దోమల నివారణకు నగర పంచాయతీలో ఫాగ్ మిషన్లు ఉన్నప్పటికీ అవి వినియోగంలోకి అధికారులు తేలేదు. దీంతో దోమల సంఖ్య నానాటికి పెరిగి పోవడమే తప్ప తగ్గే అవకాశాలు లేవు. పట్టణ వీధుల్లో చెత్తను తొలగించడానికి లారీ, ట్రాక్టర్లు ఉన్నప్పటికీ వాటిలో కొన్ని మూలన పడ్డాయని, పారిశుద్ధ్య సిబ్బంది కొరత ఉందని అధికారులు చల్లగా సెలవిస్తున్నారు. నగర పంచాయతీ అధికారుల తీరిపట్ల ప్రజలు ఆక్షేపిస్తున్నారు. వార్డుకు ఒక కౌన్సిలర్ ఉన్నప్పటికీ ప్రజల గోడు పట్టించుకోవడం లేదు. మురుగు కాలువలను శుభ్రపరచడం, దోమల మందు పిచికారి చేయించడం, చెత్త చెదారం తొలగించడం వంటి కార్యక్రమాలపై శ్రద్ధ చూపడం లేదు. వీధుల్లో అపరిశుభ్ర వాతావరణం ఉన్నచోట కనీసం బ్లీచింగ్ పౌడర్ ను చెల్లించడం వంటి కార్యక్రమాలు ఏనాడూ చేపట్టలేదు. స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాలు వచ్చినప్పుడు మాత్రం మెయిన్ రోడ్ లో ముగ్గులు చల్లడం ఉత్సవాలు జరపడం తప్ప ప్రజారోగ్యంపై శ్రద్ధ పెట్టిన నాయకులు లేరని ప్రజలు ఆరోపిస్తున్నారు. దోమల నివారణకు గృహాల్లో ఎన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నప్పటికీ అవేమీ పనిచేయట్లేదని దోమకాటుకు పిల్లా పాపలతో యావత్ కుటుంబం బాధలు పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు ఏలేశ్వరంలో దోమల నివారణకు చర్యలు చేపట్టి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని పట్టణ ప్రజల కోరుతున్నారు.



## గంగవరంలో భారీ వర్షం లోతట్టు ప్రాంతాల జలమయం







**గంగవరం ,పెన్ పవర్, ఆగస్టు 7:**గంగవరం మండలంలో బుధవారం ఉదయం నుండి భారీ వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జాతీయ రహదారి పై వర్షం నీరు విస్తృతంగా ప్రవహించాయి. అలాగే మండలంలోని పలుకొండ వాగులు ఉధృతంగా ప్రవహిస్తాయి నెల్లిపూడి గ్రామ శివారులో గల కొండ కాలువ బ్రిడ్జి పై నుండి మీరు ప్రవహించింది దీంతో గోకవరం- అడ్డతీగల, రంపచోడవరం- అడ్డతీగల ప్రధాన రహదారిలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అలాగే పంట పొలాలు జలమయమయ్యాయి. గత కొంతకాలంగా కురుస్తున్న వర్షాలకు సాగో దుంప ,వరి రైతులు నష్టాలు చూడవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు .రైతులు కొండ వాగుల ఉధృత్తిని దృష్టిలో పెట్టుకొని కొండ వాగుల వద్ద భద్రతా చర్యలు చేపట్టాలని జనసేన మండల కమిటీ అధ్యక్షుడు సిద్దు అధికారులను కోరారు.

## నరసింహ స్వామిని దర్శించుకున్న ఆర్డీవో .

**అంతర్వేది /అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 7:**సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని అమలాపురం రెవిన్యూ డివిజనల్ అధికారి జి కేశవర్ధన్ రెడ్డి బుధవారం నాడు దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వారికి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వి సత్యనారాయణ స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు



## బిందు సేద్యానికి ప్రోత్సాహం:

# కలెక్టర్ నాగరాణి

బిందు సేద్యం పై రాయితీ పరికరాలకు రైతుల నుంచి నమోదు



**పోదూరు, పెన్ పవర్, ఆగస్టు -7:**బిందు, తుంపర్ల సేద్యంకు రాయితీపై పరికరాలు పొందేందుకు ఆసక్తి కలిగిన రైతులు నమోదు చేయించుకోవాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి మేలు చేసేలా అందుబాటులో ఉన్న సాగు నీటి వనరులను సద్వినియోగం చేసుకుని బిందు, తుంపర్ల సేద్యమునకు సంబంధించి పరికరాలను రాయితీపై అందించి ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టిందని స్పష్టం చేశారు. ఈ పథకం కింద అన్ని రకాల పండ్లు, కూరగాయలు, పూల తోటలకు రాయితీపై బిందు, తుంపర సేద్య పరికరాలను అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాకు 2023-24 సంవత్సరానికి 500 హెక్టార్లు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, గత ఆర్థిక సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చేయించుకుని పరిపాలన ఉత్తర్వులు పొందని రైతులు ఈ సంవత్సరం మరల నమోదు చేయించుకోవాల్సిన అవసరం లేదన్నారు. నమోదు ప్రక్రియపై రైతులకు అవగాహన చేకూర్చడంలో వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖల మండల అధికారులు సమిష్టిగా పని చేయాలని సూచించారు. సచివాలయాల పరిధిలో వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖలకు చెందిన వెల్ఫేర్ అసిస్టెంట్లు కూడా లక్ష్యాలను పూర్తి చేసేందుకు భాగస్వాములు కావాలన్నారు. ప్రభుత్వం జిల్లాలో బిందు, తుంపర్ల సేద్యం అమలుకు చర్యలు చేపట్టడంలో భాగంగా బిందు సేద్యం నకు సంబంధించి ఐదు ఎకరాల లోపు ఉన్న సన్న, చిన్న కారు రైతులకు 90 శాతం సబ్సిడీపై, 5 ఎకరములు నుండి 12.5 ఎకరాల లోపు కలిగిన రైతులకు 50% రాయితీపై పరికరాలను అందజేయడం జరుగుతుందన్నారు. సుధాకర్, నెటాఫిమ్, గ్లోబల్ డ్రిప్ కంపెనీల పరికరాలను మాత్రమే అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. రైతులు పరికరాల కోసం ఆధార్ కార్డు, భూ యాజమాన్య పత్రం, బ్యాంకు ఖాతా, ఫోటోలు తీసుకుని దగ్గర్లోని ఆర్బికెల్లో ఉన్న గ్రామ ఉద్యాన సహాయకులు, వ్యవసాయ సహాయకులకు సమర్పించాలన్నారు. బిందు, తుంపర సేద్యం ద్వారా నీరు, ఎరువులు, కూలి ఖర్చులు ఆదాతో పాటు, దిగుబడి అధికంగా ఉంటుందన్నారు.

# చేనేతకు జీవం పోయండి

**పెన్ పవర్, ఆగస్టు -7:**చేనేతకు జీవం పోయాలని ఎపి ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపు ఇచ్చారు..చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ రంగంపై ఆధారపడ్డ ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు

ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలో అతిపెద్ద అసంఘటిత ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించే రంగాల్లో చేనేత ఒకటి అని.. చేనేత ఒక కళాత్మకమైన పరిశ్రమ అని అన్నారు. ఏపీలో ఉప్పాడ, మంగళగిరి, చీరాల, పెడన, పొందూరు, ఎమ్మిగనూరు, వెంకటగిరి చేనేత వస్త్రాలకు ప్రతీకలు అంటూ ఆయన వ్యాఖ్యానించారు.ాదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో చేనేత వస్త్రాలు అనే మాట ప్రజల్లో ఒక భావోద్వేగాన్ని నింపాయన్నారు. అలాంటి చేనేత రంగానికి జీవం పోయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాష్ట్రంలోని ఎన్.డి.ఏ. ప్రభుత్వం కచ్చితంగా చేనేత పరిశ్రమకు, ఈ రంగంపై ఆధారపడ్డ నేతన్నలకు భరోసా ఇస్తుందని హామీ ఇచ్చారు. అదే విధంగా ప్రజలు సైతం ఈ రంగానికి ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని సంవత్సరాల కిందటే చేనేత వస్త్రాలకు బ్రాండ్ అంబాసిడర్గా ఉంటానని చెప్పినట్లు పేర్కొన్నారు. ఆ క్రమంలోనే నేత వస్త్రాలను ధరిస్తున్నానని వెల్లడించారు. యువత, ఉద్యోగులు వారంలో ఒక రోజైనా చేనేత వస్త్రాలను ధరిస్తే ఈ రంగంపై ఆధారపడ్డవారికి ధీమా కలుగుతుందని పవన్ స్పష్టం చేశారు.

## సర్వే రాళ్లపై జగన్ బొమ్మ తొలగింపు ..

# పాస్ పుస్తకాలు సైతం వెనక్కి

**పెన్ పవర్, ఆగస్టు -7:** ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో హామీకి అమోద ముద్ర వేసింది. వైసీపీ హయాంలో ఎక్సైజ్ శాఖలో జరిగిన అవినీతి గురించి మంత్రివర్గంలో చర్చించారు. కొత్త పాలసీ ప్రకటనక మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మాజీ సీఎం భూమల సర్వే..రాళ్ల పై ఫొటోల అంశం పైన చర్చించారు. వాటి స్థానంలో ప్రభుత్వ ముద్రతో పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. మావోయిస్టుల పై నిషేధం పొడిగిస్తూ కేబినెట్ నిర్ణయించింది.

**ఆమోద ముద్ర:**ఏపీ మంత్రివర్గ సమావేశంలో పలు నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా స్థానిక సంస్థలు, సహకార సంఘాల్లో ముగ్గురు పిల్లలుంటే పోటీకి అనర్హత నిబంధనను తొలగించేందుకు కెబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వచ్చే అసెంబ్లీ సమావేటశంలో ఇద్దరు పిల్లలే ఉండాలన్న నిబంధనను తప్పిస్తూ బిల్లు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇక, గత ప్రభుత్వంలోని ఎక్సైజ్ అవతవకలపై కెబినెట్ భేటీలో చర్చ జరిగింది. 2014-19, 2019-24 ప్రభుత్వాల్లో ఎక్సైజ్ పాలసీలపై మంత్రివర్గం చర్చించింది.

**కొత్త పాలసీ:**గత ప్రభుత్వం దోపిడీకే ఎక్సైజ్ పాలసీ రూపొందించినట్టు కేబినెట్ అభిప్రాయపడింది. ప్రస్తుత ఎక్సైజ్ పాలసీని తప్పించి.. కొత్త ఎక్సైజ్ పాలసీ రూపొందించేందుకు కెబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎక్సైజ్ ప్రొక్యూర్మెంట్ పాలసీలో కూడా మార్పులు తేవాలని కెబినెట్ సూచన చేసింది. ఇక..మత్స్యకారులకు నష్టం చేకూర్చేలా గత ప్రభుత్వం ఇచ్చిన 217 జీవో రద్దు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వోయిస్టులపై నిషేధం పొడిగిస్తూ కెబినెట్లో నిర్ణయం ప్రకటించింది. భూమల సర్వే పేరుతో రాళ్ల పైన జగన్ బొమ్మ అంశం పైన మంత్రివర్గంలో సుదీర్ఘంగా చర్చ జరిగింది.

**కొత్తగా పాసు పుస్తకాలు:**సర్వే రాళ్లపై జగన్ బొమ్మ, పేరు తొలగించేందుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. రీ-సర్వే ప్రక్రియను అబయెన్సులో పెట్టాలని కెబినెట్ నిర్ణయించింది. తొలుత మాజీ సీఎం జగన్ బొమ్మ, పేరు ఉన్న సర్వే రాళ్లను ఏం చేయాలనే అంశంపై చర్చ సమయంలో పలువురు మంత్రులు జగన్ తీరు పైన ఆగ్రహం వ్యక్తం చేసారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com